ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

గురువారం 20 ఆగస్టు 2026 | సంపుటి: 1 | సంచిక: 64 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

టేబుల్‌పై డీఎంకె

## అవినీతి ఫైల్స్

**వాటిని అప్పడే తెరిచేలా చేయకండి**

**తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ వ్యాఖ్యలు**



ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళ నాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు.

**చెన్నై,ఆగస్ట్19 (సింగిడి)**



ఇరాన్ క్షిపణి దాడులపై

## అరబ్ ఆగ్రహం

**ఇరాన్‌తో వాణిజ్య బంధాన్ని తెంచుకుంటున్నట్లు ప్రకటన**

## 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి

పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి

అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం



నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఎ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఎ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ ిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు.

**- హైదరాబాద్,ఆగస్టు19 (సింగిడి)**



ఉచిత పథకాల పేరుతో

## ప్రజాధనం వృథా

**భూసేకరణలో బాధితులను పట్టించుకోరా**

**కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది.

**హైదరాబాద్,ఆగస్ట్19 (సింగిడి)**

## విద్యార్థులే హంతకులు

రూపారెడ్డి హత్య కేసులో సంచలన విషయాలు

**హత్యకు పాల్పడింది ..అదే స్కూల్‌లోని ఇద్దరు టెన్త్ స్టూడెంట్స్**

**జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ప్రిన్సిపల్ హత్య**

**వివరాలు తెలియడంతో విస్తుపోయిన టీచర్లు, స్టూడెంట్స్**



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున పబ్లిక స్కూల్ ప్రిన్సిపల్ కె.రూపారెడ్డి హత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె నిర్వహిస్తున్న పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులే రూపారెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. డబ్బుల కోసమే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటనలో విద్యార్థుల పాత్ర బయటకు రావడంతో తోటి విద్యార్థులు,టీచర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నల్గొండ,ఆగస్ట్19 (సింగిడి)**



లోక్ సభ సీట్లు యథాతథంగా

## కొనసాగించాలి

అందులోనే మహిళా రిజర్వేషన్ల అమలు

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్**

లోక్ సభ స్థానాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యతిరేకించింది. ప్రస్తుతమున్న 543 స్థానాలనే కొనసాగించాలని, వీటిలోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొంది. పార్లమెంటు సమావేశాల్లో పేపర్ లీక అంశంపై కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ఈ విషయంలో ప్రతిపక్షాలు విజయం సాధించినట్లు భావిస్తున్నామని తెలిపింది. నీట్ వ్యవహారంతోపాటు రామమందిర విరాళాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పోరాటానికి పిలుపునిచ్చింది.

**న్యూఢిల్లీ,ఆగస్ట్19 (సింగిడి):**

# ఫిరాజకీయింపులు

## పార్టీ మార్పులు.. కోర్టు ప్రశ్నలు.. ప్రజా తీర్పుపై చర్చ



**ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై కోర్టు ప్రశ్నలు**

**అనర్హత పిటిషన్లపై కొనసాగుతున్న న్యాయపోరాటం**

**సభలో వ్యవహారశైలిపైనా న్యాయస్థానం దృష్టి**

**బిల్లుల ఓటింగ్‌పై కీలక ప్రశ్నలు**

**దానం నాగేందర్ వాదనలపై బీఆర్ఎస్ కౌంటర్**

**ఫిరాయింపుల రాజకీయాలతో ప్రజలకు ప్రయోజనమెంత?**

**ఇంట గెలిచి రచ్చ గెలవాలి అంటారు.. కానీ తెలంగాణలో రచ్చే పెరుగుతోంది.. ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి! ఎన్నికల్లో ఒక పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే మరో పార్టీలోకి మారితే రాజకీయ వేడి మొదలవుతుంది. ఇప్పుడు ఆ వివాదం కోర్టు మెట్లెక్కింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ఎప్పుడు? సభలో వారి వ్యవహారంపై తుది నిర్ణయం ఎప్పుడు? ఈ న్యాయ, రాజకీయ పోరాటంతో నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేంటి? తెలంగాణలో ఫిరాయింపు వ్యవహారం వేడెక్కుతున్న వేళ.. రాజకీయ లెక్కలకు సమయం ఉంటే, ప్రజల సమస్యలకు పరిష్కారం ఎప్పుడు? అన్నదే అసలు ప్రశ్న.**

### ఫిరాయింపులపై కోర్టు ప్రశ్నలు

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై హైకోర్టు, సుప్రీంకోర్టు స్థాయిలో విచారణలు జరిగాయి. అనర్హత పిటిషన్లపై నిర్ణయంలో జాప్యంపైనా న్యాయస్థానాలు ప్రశ్నలు లేవనెత్తాయి. పదో షెడ్యూల్ ప్రకారం నిర్ణయం తీసుకోవడంలో సమయపాలన కీలకంగా మారింది.

### ఓటింగ్ తీరుపైనా చర్చ

శాసనసభలో బిల్లులపై ఫిరాయింపు ఎమ్మెల్యేల ఓటింగ్ వైఖరి కూడా చర్చకు వచ్చింది. వారు ఏ అంశంపై ఎలా వ్యవహరించారన్నదానిపై రాజకీయ పార్టీలు వాదనలు వినిపిస్తున్నాయి. అయితే అనర్హతపై తుది నిర్ణయం చట్టపరమైన ప్రక్రియతోనే తేలనుంది.

### దానం వాదన.. బీఆర్ఎస్ కౌంటర్

దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను స్పీకర్ తిరస్కరించడాన్ని ఆయన హైకోర్టులో సవాలు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతోంది. దీంతో న్యాయపోరాటం కొనసాగుతోంది.

### రాజకీయ పోరాటం.. ప్రజలకు లాభమేంటి?

**పార్టీ మార్పులు, అనర్హత పిటిషన్లు, కోర్టు విచారణలు.. రాజకీయ ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ ఈ పరిణామాలతో నియోజకవర్గ ప్రజలకు ప్రత్యక్షంగా దక్కుతున్న ప్రయోజనం ఏంటి? అన్నదే కీలక ప్రశ్న. ఎమ్మెల్యే పార్టీ మారాడా లేదా అన్నదానికంటే.. ప్రజల సమస్యలు పరిష్కరించాడా? అన్నదే అసలు కొలమానం.**

### ప్రజా తీర్పునకు విలువెక్కడ?

ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఒక పార్టీ తరపున ఎమ్మెల్యే గెలుస్తారు. ఆ తర్వాత పార్టీ మారితే.. ఓటర్ల నిర్ణయానికి ఉన్న విలువపై సహజంగానే ప్రశ్నలు తలెత్తుతాయి. అదే సమయంలో చట్టం తన ప్రకారం పనిచేసే అవకాశం ఇవ్వాల్సిందే.

### ప్రజలకు సమాధానం కావాలి

ఫిరాయింపులపై ఎవరు గెలిచారు? ఎవరు ఓడారు? అన్నది పార్టీల రాజకీయ లెక్క. ప్రజలకు మాత్రం అభివృద్ధి, నిధులు, సమస్యల పరిష్కారం కావాలి. రాజకీయాలు ఎన్ని మలుపులు తిరిగినా.. ప్రజా ప్రయోజనం మాత్రం పక్కకు తప్పకూడదు. పార్టీలు మారినా.. ప్రజల సమస్యలు మారవు. రాజకీయ లెక్కలు మారినా.. ప్రజల తీర్పు మారదు.

మహాబలిపురంలో

## దక్షిణాది రాష్ట్రాల సీఎంల భేటీ



అమిత్ అధ్యక్షతన భేటీకి సీఎం చంద్రబాబు హాజరు

**చెన్నై,ఆగస్ట్19 (సింగిడి):**

తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన గురువారం దక్షిణ ప్రాంతీయ మండలి 31వ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఆరుగురు ముఖ్యమంత్రులు హాజరవుతారు.

బాంబు పేల్చిన

## సుష్మితా పటేల్

సిఎం రేవంతా.. పొంగులేటా అర్థం కావడం లేదు



**కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకుంటే ఒంటరిపోరాటం**

**రాజకీయాల్లో కాక రేపిన కొండా సురేఖ తనయ**

**వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి మల్లు రవి**

మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మితా పటేల్ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ కాక రేపుతున్నాయి. కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సంచలన ప్రకటన చేశారు. పరకాల నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పరకాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పు వచ్చిందని అన్నారు.

**వరంగల్,ఆగస్ట్19 (సింగిడి)**



## మౌలిక సదుపాయాలకు పెద్దపీట

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**

**రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులలకు ఆమోదం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

**న్యూఢిల్లీ,ఆగస్ట్19 (సింగిడి)**

## కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం


అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో 9 మంది మృత్యువాత

**మృతులంతా చికిత్స కోసం వచ్చిన బంగ్లాదేశీయులుగా గుర్తింపు**

## ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్టులు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు.**

**అమరావతి,ఆగస్ట్19 (సింగిడి)**



గ్రూప్-1 పరీక్షలో

## అక్రమాలు కోకొల్లలు

అనర్హులతో పేపర్లు దిద్దించిన ఘనత ఆనాటి వైసిపిది

**ప్రైవేట్ ఏజెన్సీలకు పేపర్లు దిద్దే బాధ్యత అప్పగింత**

**ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులకు అప్పగింత**

**అసెంబ్లీలో ఆనాటి దుర్మారగాన్ని ఏకరువు పెట్టిన చంద్రబాబు**

**త్యాగం మీది అండ మాది**

## సినిమా టిక్కెట్లపై ప్రభుత్వం కీలక ఆదేశాలు

**థియేటర్ స్క్రీన్స్ ఆధారంగా రేట్లు**

**ఐదు షోలకు అనుమతి..ఆదాయంలో కార్మికులకు వాటా**

**హైదరాబాద్,ఆగస్ట్19 (సింగిడి):**
తెలంగాణలో సినిమా టికెట్ రేట్లపై ప్రభుత్వం కీలక జీవో జారీ చేసింది. కొత్తగా స్పెషల్ థియేటర్స్ కేటగిరీని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 7.1 సౌండ్, 2కె/4కె స్క్రీన్లకు స్పెషల్ కేటగిరీ వర్తించనుంది. ప్రతి థియేటర్‌లో 25 శాతం నాన్–ప్రీమియం సీట్లు ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. ఉదయం 8 నుంచి రాత్రి ఒంటిగంట వరకు 5 షోలకు అనుమతి ఇచ్చింది. చిన్న సినిమాలకు ప్రతి రోజు ఒక షో తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది. రూ.100 కోట్లు పైబడిన సినిమాలకు ప్రభుత్వం సూపర్ హై బడ్జెట్ హోదా కల్పించింది. తొలి 10 రోజులు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం కల్పించింది. టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత శాతాన్ని కార్మికుల సంక్షేమ నిధికి విరాళంగా ఇవ్వాలని షరతు పెట్టింది. కార్మికుల సంక్షేమ నిధికి రూ.కోటి వరకు విరాళం తప్పనిసరి చేసింది.

## ఇరాన్ క్షిపణి దాడులపై అరబ్ ఆగ్రహం

**ఇరాన్‌తో వాణిజ్య బంధాన్ని తెంచుకుంటున్నట్లు ప్రకటన**

**న్యూఢిల్లీ,ఆగస్ట్19 (సింగిడి):**
ఇరాన్‌తో అన్ని వాణిజ్య, ఆర్థిక లావాదేవీలను నిలిపివేసినట్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రకటించింది. ఇరాన్ క్షిపణి దాడుల నేపథ్యంలో యూఏఈ ఈ చర్య తీసుకుంది. ప్రాంతీయ ఉద్రిక్తతల దృష్ట్యా... ఇరాన్‌తో అన్ని వాణిజ్య, వ్యాపార వ్యవహారాలు, ఆర్థిక లావాదేవీలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేశామని యూఏఈ విదేశాంగ మంత్రిత్వ శాఖ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ అఫ్రా అల్ హమెలీ తెలిపారు. మరో క్షిపణి ముప్పు గురించి దేశ ప్రజల్ని హెచ్చరిస్తూ ఫోన్ అలర్ట్ జారీ చేసిన దాదాపు రెండు గంటల తర్వాత యూఏఈ ఈ ప్రకటన చేసింది. 'ప్రస్తుత పరిస్థితి, క్షిపణి ముప్పు కారణంగా, వెంటనే ప్రజలు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని యూఏఈ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ సదరు ఫోన్ అలర్ట్‌లో పేర్కొంది. అయితే, ఆ అలర్ట్‌ను కొద్దిసేపటికే ఉపసంహరించారు.
ఫిబ్రవరి 28న పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి, ఇరాన్ దాడుల తీవ్రతను యూఏఈ ఎక్కువగా ఎదుర్కొంది. ఈ ప్రాంతంలోని మరే ఇతర దేశం కంటే ఎక్కువగా, దాదాపు 3,000 క్షిపణులు, డ్రోన్‌లు ఆ దేశంపై ఇరాన్ ప్రయోగించింది. గల్ఫ్‌లోని నౌకా రవాణాపై ఇరాన్ రెండు బాలిస్టిక క్షిపణులను ప్రయోగించిందని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆరోపించగా, ఈ ఆరోపణను ఇరాన్ ఖండించింది. ఇరాన్ తమ దేశం వైపు క్షిపణిని ప్రయోగించిందన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ ఖండించారు. ఈ వాదన ప్రాంతీయ విశ్వాసానికి, భద్రతా ప్రయత్నాలకు హానికరమని ఆయన పేర్కొన్నారు.

## 22/ఎ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఎ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఎ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఎభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 22/ఎ సమస్యను ఫాస్ట్‌ట్రాక విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

## మౌలిక సదుపాయాలకు పెద్దపీట

వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు–గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు–గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్–భద్రక 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక–హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక–పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించార. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. లాగే బిహార్‌లోని ముజఫర్‌పూర్–సీతామర్హి–సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

## లోక్ సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు. అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం

**న్యూఢిల్లీ,ఆగస్ట్19 (సింగిడి):**
నీట్ ప్రశ్నపత్రం లీకేజ్ వ్యవహారం, జాతీయ పరీక్షల సంస్థలో సంస్కరణలకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పరీక్షల నిర్వహణలో శాశ్వత, సమగ్ర సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కోర్టు స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణకు పటిష్ఠ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడింది. ఎన్‌టీఏలో చేపట్టిన సంస్థాగత సంస్కరణలు, ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షల పారదర్శకత, సైబర్ భద్రత తదితర అంశాలపై పూర్తి వివరాలను అఫిడవిట్‌లో పొందుపరచాలని సుప్రీంకోర్టు కోరింది. కేవలం తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక ఆరాధే ధర్మాసనం ఈ వ్యవహారాన్ని విచారిస్తోంది. ఎన్‌టీఏలో సంస్కరణలను తాము పర్యవేక్షిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా వ్యవస్థాగత మార్పులు అవసరమని పేర్కొంది. ఎన్టీఏను సంస్థాగతంగా బలోపేతం చేయాలని, నీట్ పరీక్షల భద్రతకు శాశ్వత కమిటీ అవసరమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. విద్యార్థుల భవిష్యత్తు, విశ్వసనీయత కోసం ఎన్టీఏలో నిర్మాణాత్మక మార్పులు చేయాలని సూచించింది. నీట్–2026 ప్రశ్నపత్రం లీక నేపథ్యంలో పరీక్ష రద్దు చేయాల్సి రావడం, విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందుల తర్వాత ఎన్టీఏ పనితీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎన్టీఏలో శాశ్వత సంస్కరణలు అమలు చేయడంపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది.

# కోల్‌కతా హోటల్‌లో అగ్నిప్రమాదం

**అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో 9 మంది మృత్యువాత**

**మృతులంతా చికిత్స కోసం వచ్చిన బంగ్లాదేశీయులుగా గుర్తింపు**

**కోల్‌కతా,ఆగస్ట్19 (సింగిడి):**
పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని మిర్జా గాలిబ్ వీధిలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో 9 మంది చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 1.45 నిమిషాలకు ప్రమాదం చోటుచేసుకున్నది. అగ్నిమాపక సిబ్బంది తో పాటు పోలీసులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. గాయపడ్డవారిని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. దట్టమైన పొగ కమ్ముకోవడం వల్ల పై అంతస్తులకు చేరుకోవడానికి అగ్నిమాపక సిబ్బంది ఇబ్బందిపడింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అగ్నిప్రమాదంలో ఓ చిన్నారి సహా 9 మంది మృతి చెందారు. న్యూమార్కెట్ ప్రాంతంలోని ఫ్రీ



స్కూల్ వీధిలో అర్ధరాత్రి 2 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పలువురు చిక్కుకుపోయి మరణించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారందరూ బంగ్లాదేశీయులేనని అగ్నిమాపక శాఖ తెలిపింది. మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం వారు కోల్‌కతాకు వచ్చారని అధికారులు తెలిపారు. ఏసీ పేలడంతో మూడో అంతస్తులో మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఘటనకు గల కారణం ఇంకా వెల్లడించలేదు. మంటలు చెలరేగగానే హోటల్‌లోని కొందరు బయటకు పరుగుతీశారు. అగ్నికీలలు చుట్టూ ఉన్న ఇళ్లవైపు వ్యాపించడంతో ప్రజలు హాహాకారాలు చేశారు. ఘటన గురించి తెలియగానే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజన్ల సాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు. దట్టమైన పొగ వ్యాపించడంతో సహాయ కార్యక్రమాలకు కాస్త అంతరాయం ఏర్పడిందని ఓ పోలీసు అధికారి తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం బిర్భూమ్ జిల్లాలోని ఓ హోటల్ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మరణించగా పలువురు గాయపడ్డారు.

# బాంబు పేల్చిన సుష్మితా పటేల్

'పొంగులేటి ముఖ్యమంత్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు' అని సుష్మితా వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా అని సుష్మితా పటేల్ సవాల్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ మధ్య పోటీ జరుగుతోందని వ్యాఖ్యానించారు. రేవూరి ప్రకాశ్ రెడ్డికి పరకాల టికెట్ ఎలా ప్రకటిస్తారని సుష్మితా పటేల్ ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేయించి ఇప్పుడే ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. తమ ఇలాఖాకు వచ్చి తమతో ఎందుకు పెట్టుకుంటున్నారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు






టికెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సోదరుడికి సంబంధించిన అవినీతిపై ఇప్పటివరకు రూ.200 కోట్ల వ్యవహారాన్ని మాత్రమే బయటపెట్టానని సుష్మితా పటేల్ ఆరోపించారు. తనపై కౌంటర్ ఇస్తే మరిన్ని విషయాలను బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల సమయానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారో, ఉండరో కూడా సందేహమేనని సుష్మితా పటేల్ వ్యాఖ్యానించారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా సుస్మిత వ్యాఖ్యలు ఉన్నాయని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. పూర్తి వివరాలు తెప్పించుకున్న తర్వాత ఆమెపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కోకొల్లలు

**అమరావతి,ఆగస్ట్19 (సింగిడి):**



వైకాపా హయాంలో జరిగిన గ్రూప్–1 పరీక్షల్లో భయంకరమైన అక్రమాలు జరిగాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుకున్నారని.. పేపర్లను పూర్తిగా అనర్హులతో దిద్దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్–1 అక్రమాలపై శాసనసభలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. 'గ్రూప్–1పై నివేదికలు చూస్తే భయంకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏపీపీఎస్సీ నియమాలు, నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు. పేపర్లు దిద్దే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇవ్వడమే తప్పు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఆమోదం లేకుండా ఏ పనీ చేయకూడదు. పేపర్లు దిద్దడంలో ప్రతి దశలోనూ నిబంధనలు ఉల్లంఘించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు చేయాల్సిన పనిని కార్మికులతో చేయించారు. ఈ మెయిల్, గూగుల్ డ్రైవ్, వాట్సప్‌లో వివరాలు షేర్ చేసుకున్నారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దే అధికారం వీరికి ఎవరిచ్చారని నిలదీసారు. మార్కులు తగ్గించడం.. పెంచడం ఇష్టం వచ్చినట్లు చేశారు. సీఎం ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కు సెక్రటరీ పోస్టు ఇచ్చారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను కట్టడి చేశారు. అభ్యర్థుల ప్రతిభ చూసి ఉద్యోగాలు ఇవ్వలేదు. వ్యవస్థలపై నమ్మకం కోల్పోయేలా ప్రవర్తించారు. తొలుత హైదరాబాద్‌లో, రెండోసారి హాయలాండ్‌లో పేపర్లు దిద్దించారు. హైదరాబాద్‌లో ఎవాల్యుయేషన్ చేసిన వారిలో 25 మంది అనర్హులు. హాయలాండ్‌లో ఎవాల్యుయేషన్ చేసిన 66 మందీ అనర్హులే. మాన్యువల్ ఎవాల్యుయేషన్ జరగాలి.. డిజిటల్ మూల్యాంకనం వద్దని హైకోర్టు చెప్పింది. భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు, ప్లంబర్లతో పేపర్లు దిద్దించారని ఆనాటి అక్రమలాపై చంద్రబాబు ఏకరువు పెట్టారు. ఫ్రీలాన్సర్ మహంకాళి రఘురామ్‌ను నియమించారు. 166 మందిలో 50 మంది డిగ్రీ లెక్చరర్లను వినియోగించారు. గ్రూప్–1 జవాబు పత్రాల్లో ఫ్లూయిడ్‌తో తప్పులు దిద్దకూడదు. కానీ.. 55 చోట్ల తప్పులు సరిచేశారు. 49వేల డూప్లికేట్ ఓఎంఆర్ స్లిప్పులు ప్రింట్ చేశారు. గ్రూప్–1 పరీక్షలు రాసిన లెక్చరర్‌ను కూడా పేపర్లు దిద్దేందుకు పిలిచారు. కోర్టులను పక్కదారి పట్టించేందుకు అధికారులతో తప్పుడు అఫిడవిట్లు వేయించారు. ఖర్చుల కోసం రూ.1.14 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో సిట్ ఏర్పాటైందన్నారు. వైకాపా హయాంలో గ్రూప్–1 నిర్వహణ అతిపెద్ద స్కామ్. ఇలాంటి తప్పులు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి. ఎవరైనా ప్రతిభకు పట్టం కట్టాలి.. పైరవీలకు దూరంగా ఉండాలి. ఇలాంటి తప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాల్సిందేనని చంద్రబాబు అన్నారు. చేసింది సరైనదే అని చెప్పే దమ్ము, ధైర్యం వైకాపా నేతలకు ఉందా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ప్రతిభావంతులు నష్టపోతారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మనందరిదని సీఎం చంద్రబాబు అన్నారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 315 ప్రకారం ఏపీపీఎస్సీ ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర సర్వీసుల్లోకి వచ్చే అధికారులను గ్రూప్–1 పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారని, ఎంతో శ్రమించి అభ్యర్థులు ఉద్యోగాలు సాధిస్తారని చెప్పారు. అలాంటి పరీక్షల్లో గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజలు, ఉద్యోగార్థులు ఈ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ జవాబుదారీతనానికి వేదిక అని, ఇక్కడి నుంచే ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా ఏపీపీఎస్సీలో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2019–24 మధ్య రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని తాను చాలాసార్లు చెప్పానని చంద్రబాబు అన్నారు. ప్రభుత్వంలోని వివిధ వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసం పోయేలా గత పాలకులు వ్యవహరించారని విమర్శించారు.

## మహాబలిపురంలో దక్షిణాది రాష్ట్రాల సిఎంల భేటీ

ఈ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో ఏపీ ప్రయోజనాలకు సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన ప్రస్తావించనున్నారు. ఆ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టం అమలుపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాల పరిష్కారానికి కేంద్రం చొరవ తీసుకోవాలని కోరనున్నారు. షెడ్యూల్ 9,10 సంస్థల విభజనపై కేంద్రం దృష్టికి ఆయన తీసుకెళ్లనున్నారు. ఆస్తులు, అప్పుల పంపకం, పెండింగ్‌లోని ఆర్థిక అంశాల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. అలాగే రెవెన్యూ గ్యాప్, పన్ను సంబంధిత అంశాలను కూడా ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. దుగరాజుపట్నం పోర్టు అంశాన్ని కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్రాన్ని ఆయన కోరనున్నారు. రైల్వే కనెక్టివిటీ, విమానాశ్రయాల అభివృద్ధిపై చర్చించనున్నారు. పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి కేంద్ర సహకారం ఆయన కోరనున్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అంశాన్ని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రస్తావించనున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు అందిస్తున్న సహకారానికిగాను కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలపనున్నారు. మిగిలిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయడంతోపాటు నిధులు సమకూర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నారు.

## ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం వృథా

**భూసేకరణలో బాధితులను పట్టించుకోరా**

**కళ్యాణలక్ష్మి విచారణపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఆగస్ట్19 (సింగిడి):**
ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టులో బుధవారం కీలక చర్చ జరిగింది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయపడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో గురువారం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కళ్యాణలక్ష్మి షాదీ ముబారకపైఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్దిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కళ్యాణలక్ష్మి షాదీ ముబారకపై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# త్యాగం మీది.. అండ మాది

**వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం**

**నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు**

**అమరావతి, ఆగస్ట్ 19 (సింగిడి):**
వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.రూ.518 కోట్ల మేర పరిహారం అందజేతవెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్టైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.



## లోక్ సభ సీట్లు యధాతథంగా కొనసాగించాలి

ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌లు మీడియాకు వెల్లడించారు. అరుణాలచల్ ప్రదేశ్‌లో చైనా ఆక్రమణలపై కేంద్రం సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విదేశీ విధానంపైనా విమర్శలు గుప్పించింది. అనేక అంశాల్లో కేంద్రం వైఫల్యం చెందిందని ఆరోపించిన కాంగ్రెస్.. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమాన్ని మరింత విస్తరించాలని సీడబ్ల్యూసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 800 నగరాలు, పట్టణాల్లో వీటిని నిర్వహించాలని, కొన్ని చోట్ల రాహుల్ పాల్గొంటారని పేర్కొంది.

## టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్

డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

## ఫోటో జర్నలిస్టుగా చంద్రబాబు

**అమరావతి,ఆగస్ట్19 (సింగిడి):**
వరల్డ్ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫొటో జర్నలిస్ట్‌గా మారారు. ఫొటో జర్నలిస్ట్‌లు అందరిని కలిపి సీఎం గ్రూప్ ఫొటో తీశారు. కెమెరా తీసుకుని తానే ఫొటో తీస్తానని చెప్పారు. వరల్డ్ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఫొటో జర్నలిస్ట్‌లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేస్తూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తున్న ఫొటోగ్రాఫర్లకు సీఎం అభినందనలు తెలిపారు. మానవ అనుభవాలను, అద్భుతమైన చిత్రాలుగా ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు చెప్పారు. మీడియా, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్ల అంకితభావం, కళాత్మకత, నిరంతర కృషి అభినందనీయమని ప్రశంసించారు.

## విద్యార్థులే హంతకులు

ఇంతటి దుర్మార్గానికి ఒడిగడతారని అనుకోలేదని అంటున్నారు. ఈ నెల 11న కొండమల్లేపల్లి మండలంలోని వేర్వేరు తండాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాస్క్, హుడీ ధరించి రూపారెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు. ఒక విద్యార్థి ఇంట్లోకి వెళ్లి డబ్బులు ఇవ్వాలని బెదిరించగా.. ఆమె ప్రతిఘటించారు. మాస్క్ ఊడిపోవడంతో విద్యార్థిని గుర్తించి కేకలు వేశారు. గుర్తింపు బయటపడటంతో వెంట తీసుకెళ్లిన కత్తితో రూపారెడ్డిని పొడిచి హత్య చేశాడు. అనంతరం ఇంట్లో ఉన్న రూ.2.20లక్షలు తీసుకుని బయట ఉన్న మరో విద్యార్థికి రూ.40వేలు ఇచ్చాడు. ఇద్దరు విద్యార్థులు చోరీలు చేస్తూ జల్సాలకు అలవాటు పడినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. విచారణ సమయంలో విద్యార్థి జేబులో ఉన్న రూ.1.60లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నగదుకు రక్తపు మరక ఉండటాన్ని గుర్తించారు. రక్తపు మరకలపై ప్రశ్నించడంతో విద్యార్థులు నిజం అంగీకరించారు.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
20-8-2026



# ఫోటోగ్రాఫర్లు చరిత్రను, జ్ఞాపకాలను భద్రపరిచే కళాకారులు

- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్
- ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా ఫొటోగ్రాఫర్ల దినోత్సవం
- జెండా ఎగురవేసి, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నీలం

**పటాన్చెరు, ఆగస్టు 19 (సింగిడి):** గతంలో నీలం మధు చేయించిన హెల్త్ ఇన్సురెన్సులు తమకు ఎంతో ఉపయోగపడ్డాయని గుర్తుచేసుకున్న ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు. ఒక ఫోటో అనేది కేవలం ఒక చిత్రం కాదని, అది ఒక కాలానికి, ఒక సంఘటనకు, ఒక జ్ఞాపకానికి శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని అ ఫోటో మన జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బాధ్యతను ఫోటోగ్రాఫర్లు నిర్వర్తిస్తున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన కార్యక్రమం, ప్రజా ఉద్యమం, సామాజిక పరిణామం, కుటుంబ వేడుకలను చిత్రాల రూపంలో భద్రపరచడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని నీలం మధు అన్నారు. ఎన్నో సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా నాటి జ్ఞాపకాలను కళ్లముందు నిలిపేది ఫోటోగ్రఫీ అని పేర్కొన్నారు. అందుకే ఫోటోగ్రఫీ వృత్తిని ఎంచుకుని సేవలందిస్తున్న వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని గతంలో తాను చేయించిన హెల్త్ ఇన్సూరెన్సు కార్యక్రమాన్ని గుర్తుచేసుకున్నారు.. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, వారి వృత్తిపరమైన అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాజేశ్వర్, ఇస్నాపూర్ ప్రెసిడెంట్ నరేందర్, శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సందీప్, కౌన్సిలర్స్ సంఘన్నగారి గోపాల్, దస్తగిరి,లక్ష్మా రెడ్డి, మురళి, కృష్ణ యాదవ్, శంకర్, పవన్,రవి, రాజేష్, ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్‌లోని వివిధ కాలనీల్లో రూ. 79 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. శ్రీ వెన్ ఎంక్లేవ్‌లో రూ. 38 లక్షలు, సరస్వతి ఆర్కేడ్‌లో రూ. 20 లక్షలు, మెట్ కాన్ గూడలో రూ. 21 లక్షల నిధులతో మొత్తంగా ఈ పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో కోట్లాది రూపాయలతో అంతర్గత డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ అదే



తరహాలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట డంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. ప్రజల అవసరాలను పట్టించుకోకుండా నాయకులు కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-- మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారు, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్‌తో పాటు కాలనీ అధ్యక్షులు మరియు సభ్యులు శ్రీధర్ గౌడ్, సోమరాజు, రాజశేఖర్ రెడ్డి, కేశవ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, భూపాల్ రెడ్డి, కాలనీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


**పటాన్చెరు, ఆగస్టు 19 (సింగిడి):** నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు పవన్, వీరేశం, రాజేశ్వర్, రజనీకాంత్, సుధాకర్, అశోక్, కార్తీక్ గౌడ్, నరసింహ, సునీల్, శంకర్, రవీందర్, సతీష్,



సదానందం, అశోక్, మహిపాల్ రెడ్డి, వీరన్న, నరసింహ, పరమేశ్వరరావు, మురళి, నరేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అపురూపమైనది మనిషి జన్మ

- ఆస్వాదించడం మనిషి హక్కు
- ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, ఆగస్టు 19 (సింగిడి):** మనిషి పుట్టుక ఎన్నో సంవత్సరాల తర్వాత ప్రాప్తిస్తుందని నానుడి ఉందని ఈ రకంగా ప్రాప్తించిన మనిషి జన్మను ఆస్వాదించడమే మనిషి హక్కని, ఆత్మహత్య చేసుకునే హక్కు లేదని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ అన్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న ఆత్మహత్యలపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో కష్టసుఖాలు సర్వసాధారణమని వాటిని తట్టుకునే మనోధైర్యం మనలోనే నిగూఢమై ఉంటుందని అన్నారు. అవసరాన్ని బట్టి దానిని బయటకు తీయాలని అన్నారు. మనిషికి ప్రాణం కంటే ఎక్కువ ఏదికాదని, మనిషి జీవించి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆమె అన్నారు. వారం రోజుల వ్యవధిలోని ముగ్గురు యువకులు అప్పుల బాధతో చనిపోవడం బాధాకరమని వికారాబాద్ జిల్లా కేంద్రంలో అడ్వకేట్ అప్పుల వేధింపులకు శేఖర్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా మండలం ఎనికె పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ దయాకర్ వేధింపులు తట్టుకోలేక కృష్ణమోహన్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం అదే మండలంలో అంగడి చిట్టెం పల్లి గ్రామానికి చెందిన మంగలి సురేష్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఆమె ఈ విధంగా స్పందించారు. క్షణికావేశంలో యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అధికంగా యువత అప్పుల బాధతో సూసైడ్ చేసుకుంటున్న విషయం ఆవేదనకు గురించేస్తోందని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఆత్మహత్యతో సమస్యలు పరిష్కారం కావని ఒక్కక్షణం ఆలోచించాలని కుటుంబాన్ని గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. మనలను నమ్ముకున్న కుటుంబం రోడ్డున పడుతుందని గుర్తించుకోవాలని అన్నారు. సమస్యలకు చావు ఒక్కటే పరిష్కారం కాదని అన్నింటినీ తట్టుకొని నిలబడడమే జీవిత పరమార్థమని ఆమె అన్నారు. యువత పేదదారి పట్టకుండా అలోచించి పనులు చేసుకొని ధైర్యంగా జీవించాలని హితవు చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణచర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 19 (సింగిడి):** సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల పరిధిలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు కోరారు. అలాగే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా ఆర్అండ్‌బీ రోడ్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న రహదారి పనుల పురోగతిపై కలెక్టర్‌తో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి



అవసరమైన బోర్ల ఏర్పాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సబ్ సెంటర్ల అభివృద్ధిపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సి ఎస్ ఆర్, డి ఎం ఎఫ్ టి, ఎం ఎస్ టి తదితర నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, అందుబాటులో ఉన్న నిధులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు పెండింగ్ పనులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేలు సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే




**పటాన్చెరు, ఆగస్టు 19 (సింగిడి):** పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంతాలలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు పెంచాలి

- మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి వినతిపత్రం

**కొల్చారం, ఆగస్ట్ 19 (సింగిడి):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నాడు కూల్చారం మండలం లో నర్సాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మా రెడ్డికి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కె నర్సమ్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా విద్యుత్తు తదితర



పనులలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న వీరి పట్ల ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని రాష్ట్రంలో మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల 800 పైన కార్మికులు చనిపోయారని గత ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ఈ విధానవల్ల నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల కార్మికులందరికీ తీవ్రంగా నష్టం జరుగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని రెండో పి అర్ సి పరిధిలోకి కార్మికులకు తీసుకోవాలని కనీస వేతనాల అమలు చేయాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని ,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సౌకర్యాలు మరియు దహన సంస్కారాలకు 30,000 చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సమస్యలుపరిస్కరించాలని అన్నారు.కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు మల్లేశం,రవి,ప్రశాంత్ ,సత్యం, మల్లేష్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బతోట నాగేశ్వర్ రావుకు ప్రేమ్ కుమార్ నివాళి



**కూకట్‌పల్లి, ఆగస్టు 19 (సింగిడి):** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధి వసంతనగర్ కాలనీకి చెందిన జనసేన పార్టీ నాయకుడు తోట నాగేశ్వర్ రావు బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ నాగేశ్వర్ రావు పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోట నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని కార్యకర్తలు అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోల్లా శంకర్, వేముల మహేష్, మండల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా సతీష్ ఆరోరా జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, ఆగస్టు 19 (సింగిడి):** బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ ఆరోరా జన్మదిన వేడుకలు బాలాజీ నగర్ డివిజన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, డివిజన్ సెక్రటరీ వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకుడు పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా స్థానిక శివానంద రిహాబిలిటేషన్ కేంద్రం, రాందేవ్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం రెడ్డి సతీష్ ఆరోరా నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన వ్యూహాత్మక విధానాలు పార్టీని విజయపథంలో నడిపించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాంటి నాయకుని జన్మదినాన్ని తమ మధ్య వేడుకగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాందేవ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ యోబు, కల్పనా, నాయినేని చిన్న తులసి రావు, సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు, వట్టి ఉపేందర్ రెడ్డి, పులి మురళి, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులకు హెల్త్‌కార్డులు పంపిణీ

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 19 (సింగిడి):** ఈ రోజు జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా బార్ అసోసియేషన్, సంగారెడ్డి కార్యాలయంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో, ఇ.సి. కమిటీ ద్వారా న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులతో పాటు ఇతర న్యాయవాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధారిపల్లి అశోక్, ఉపాధ్యక్షురాలు మంజు లా రెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేందర్, ఇ.సి. సభ్యులు ఏరిల్ రెడ్డి, అంబదాసు, కె. అరుణ కుమారి, ఎరుబోతు సురేందర్, శ్రీనివాసు గౌడ్, నందు కుమార్, నర్సింలు, సందీప్ తదితరులతో పాటు సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం సిగ్గుచేటు


- బిఆర్ఎస్‌వి జిల్లా ప్రతినిధి దత్తాత్రేయ రావు

**వికారాబాద్, ఆగస్టు 19(సింగిడి):** ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వెళుతున్న నాయకులను హౌస్ అరె-స్ట్ చేయడం సిగ్గుచేటని బి ఆర్ ఎస్ వి వికారాబాద్ జిల్లా ప్రతినిధి దత్తత్రేయరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్య శాఖ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావుని, అలాగే తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం అత్యంత సిగ్గుచేటని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యని ఆయన తీవ్రంగా ఖండించారు. సనత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిలో వాస్తవ పరిస్థితులు, అక్కడ పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు. కేసీఆర్ నగర్‌లో ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్



రావును, మణికొండలో తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలను ఇంటి నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, ప్రభుత్వ ఆస్పత్రిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించడానికి వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎందుకు వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో సమస్యలు లేకపోతే నాయకులను ఎందుకు అడ్డుకుంటున్నారని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమై ఉంటే వారి బాధలు బయటకు రాకుండా ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేయాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ భయపడేదిలేదని ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకులను హౌస్ అరెస్టలతో ఆపలేరని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులకు ప్రజల సమస్యలు తెలుసుకునే హక్కు ఉందని, పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం మానుకోవాలని ఆయన అన్నారు.

## నూతన పంచాయతీ భవనం ప్రారంభించిన తిరుపతి రెడ్డి



**కొడంగల్, ఆగస్టు 19(సింగిడి):** కొడంగల్ మండలం లోని అప్పాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి ఎనుముల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించిన గ్రామ సర్పంచ్ బొడ్రాయి వెంకటయ్యకు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ నందారం ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబయ్య గౌడ్, ఉపసర్పంచ్ పకిరప్ప, పార్టీ గ్రామ అధ్యక్షుడు సంగప్ప, గోకుల్ సింగ్, బందయ్య గౌడ్ పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi గురువారం 20-8-2026

# ఎడిటోరియల్

Editorial

## వాతావరణ మార్పుల కట్టడిలో రేడియో ప్రసారాలు

(20 ఆగస్టు "జాతీయ రేడియో దినం" సందర్భంగా)

ప్రపంచ మానవాళికి ఆత్మీయ నేస్తంగా గత 130 ఏండ్ల నుంచి సమాచార వినోద విజ్ఞాన క్రీడా సమకాలీన వార్తలను ఇంటింటి చేర్చుతున్న ఎలక్ట్రానిక్ ఉపకరణంగా రేడియో అమూల్య సేవలను అందిస్తున్నది. టెలివిజన్, ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్ రాకతో రేడియో వినియోగం కొంత తగ్గినా, నేటికీ మారుమూల మానవాళి మనసులను సహితం దోస్తున్న ఉపకరణం రేడియో మాత్రమే. నమ్మకానికి పెట్టింది పేరు మన రేడియో. సాపేక్షంగా చవకైన సాధనంగా రేడియో ప్రపంచ వార్తలను క్షణాల్లో అందిస్తూ, సహజ/మానవ తప్పిద విపత్తుల సమయంలో ప్రజలకు విలువైన సమాచారాన్ని అందిస్తున్న రేడియో ప్రాధాన్యం ఎన్నటికీ చెక్కుచెదరదు. వాహన ప్రయాణ సమయాల్లో మనందరికీ ఉపయోగకరమైన రేడియో మన నిత్య స్నేహితుడిగా వ్యవహరిస్తున్నది.

**రేడియో ఆవిష్కరణ - అనేక ప్రయోజనాలు:**

1895లో ఇటాలియన్ గుల్గిమో మార్కోనీ ఆవిష్కరించిన రేడియో కాలక్రమంలో 1919లో అమెరికాలో తొలి రేడియో స్టేషన్ ప్రారంభం కావడం, 1939లో ఎఫ్‌ఎం రేడియో ప్రసారాలు ప్రారంభం అయ్యాయి. 1994లో డిజిటల్ రంగులు అద్దుకోని 24 - గంటల సమాచార వితరణ ప్రసారాలు చేస్తున్న రేడియో నేటికీ ప్రతి ఇంట్లో మారుమోగుతానే ఉన్నది. ప్రపంచవ్యాప్త సమాచారం, విద్య, వైజ్ఞానిక, వ్యవసాయ, వినోద, వాతావరణ హెచ్చరికలు, స్థానిక వార్తలు, సంగీతం, లలిత గీతాలు, క్రీడా విశేషాలు, రన్నింగ్ కామెంటరీలు, చర్చలు, మార్కెటింగ్ అంశాలు, సమకాలీన సమస్యలు లాంటి అనేక అంశాలను నిత్యం మన వద్దకు చేర్చుతున్న రేడియో ప్రయోజనాలు అనంతం.

**జాతీయ రేడియో దినం-2026:**

పాశ్చాత్య దేశాలు, ముఖ్యంగా అమెరికా చొరవతో ప్రతి ఏట 20 ఆగస్టు రోజున "జాతీయ రేడియో దినం (నేషనల్ రేడియో డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రేడియో విలువను అవగాహన పరచడం, నవ్య టెక్నాలజీలను అందిపుచ్చుకొని అవసర మార్పులు చేసుకుంటూ నేటికీ రేడియో తన ఉనికిని చాటుకుంటూనే ఉన్నది. ప్రపంచ రేడియో దినం వేదికగా స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ రేడియో ప్రసారాలు నిర్విరామంగా కొనసాగడాన్ని ప్రజలకు అవగాహన పరచడం కూడా జరుగుతుంది. అంతర్జాల డిజిటల్ టెక్నాలజీలను అందిపుచ్చుకొని వాతావరణ సమాచారాన్ని, వాతావరణ మార్పుల కట్టడికి నడుంబించిన మన నమ్మకమైనా మిత్రుడు రేడియో అంటూ ఏకరువు పెట్టడం కూడా జరుగుతుంది.

**మానవాళి శ్రేయస్సులో రేడియా:**

ప్రపంచ మానవాళిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాతావరణ ప్రతుల మార్పులను ప్రజల చెత్తకు చేర్చుతూ పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వాతావరణ స్థాపన, పౌర సమాజ పాత్రను సహితం వివరించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో రేడియో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న వేళ జాతీయ రేడియో దినం సందర్భంగా రేడియో మాద్యమంగా వాతావరణ మార్పులు, వాతావరణ కార్యాచరణకు శక్తివంతమైన సాధననగా రేడియా నిర్వహిస్తున్న ప్రచారాలు నిర్వహించడం జరుగుతుంది. జాతీయ రేడియో దినం వేదికగా కార్యశాలలు, వెబినార్లు, సదస్సులు, చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యా వైజ్ఞానిక సమావేశాలు లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించాలి.


నేటి ఆధునిక డిజిటల్-ఏఐ యుగంలో కూడా రేడియో అవసర మార్పులు చేసుకుంటూ మానవాళి ప్రియ విశ్వాస నేస్తంగా రేడియో సేవలు అందిస్తున్న వేళ అందరికీ ప్రపంచ రేడియో దినోత్సవ శు భాకాంక్షలను తెలుపుకుందాం, రేడియో ప్రసారాలతో ప్రయోజనం పొందుదాం.

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## సంప్రదాయేతర ఇంధనాలే భవిష్యత్తు ఆశాకిరణాలు

(20 ఆగస్టు "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" సందర్భంగా)

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏట నిర్వహిస్తున్న "జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం" లేదా "నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే" పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం, అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం,



పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2026 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమా కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి.

**పునరుత్పాదక తరగని సుస్థిర ఇంధనాలు:**

సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసిన తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని 'పునరుత్పాదక లేదా తరగని శక్తి' అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణ శక్తి), బయో మాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని "పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేయుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డిజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది.

**పునరుత్పాదక విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో భారత్:**

పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటి వరకు భారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగా వాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. పునరుత్పాదక శక్తి వనరుల్లో సౌర శక్తి, పవన శక్తి అగ్ర భాగాన ఉన్నాయని గమనించాలి.

నేడు భారత్‌లో ఇంటింటా సౌరశక్తి వినియోగం పెరుగుతోంది. పునరుత్పాదక శక్తి వనరుల పట్ల అవగాహన పెరుగుతోంది. మనం కూడా మన ఇండ్లలో సోలార్ ఎనర్జీ యూనిట్లను ఏర్పాటు చేసికుందాం. ఆర్థికంగా లాభపడుతూ పర్యావరణ కాలుష్యాలను తగ్గిద్దాం. సోలార్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం భారీగా సబ్సిడీని ఇస్తూ ప్రోత్సహించడం సంతోషదాయకం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# 2027 పుష్కరాల సవాళ్లు - సన్నద్ధత

## కేసీఆర్ స్వర్ణకంకణ మొక్కుల నుంచి రేవంత్ సర్కార్ మాస్టర్ ప్లాన్ దాకా: ధర్మపురి పుష్కర ప్రస్థానం

**గోదావరి పుష్కరాలు అనగానే సాధారణంగా అందరి మదిలోనూ మెదిలే మొదటి పేరు రాజమహేంద్రవరం. అయితే, అంతటి ప్రాచీన పౌరాణిక వైభవం, చారిత్రక నేపథ్యం ఉన్న గోదావరి నదీ తీర సంస్కృతి కేవలం ఆంధ్ర ప్రాంతానికే పరిమితం కాలేదు. సహస్రాబ్దాల ఆధ్యాత్మిక వారసత్వాన్ని తన గర్భంలో దాచుకున్న తెలంగాణలోని గోదావరి తీర క్షేత్రాలు కూడా పుష్కరాల సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన, సమానమైన ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. ఈ సుదీర్ఘ నదీ పరివాహక ప్రాంతంలో 'దక్షిణకాశి'గా, వైష్ణవ-శైవ సంప్రదాయాల సంగమ క్షేత్రంగా విరాజిల్లుతున్న జగత్ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి.**

**జగజ్జనకుడు బ్రహ్మదేవుడు, లక్ష్మీసమేతుడైన నరసింహస్వామి, యమధర్మరాజు, శివుడు ఒకేచోట కొలువై ఉన్న త్రిమూర్తి సాన్నిధ్య వైభవం, వేదపారాయణ సంప్రదాయాలు కలగలిసిన ధర్మపురి క్షేత్రానికి గోదావరి పుష్కరాల చరిత్రలో ఒక ప్రత్యేకమైన, అద్వితీయమైన స్థానం ఉంది.**



ధర్మపురి పుష్కరాల ఆధునిక చరిత్రను పరిశీలిస్తే 2003 జూలై 30 నుంచి ఆగస్టు 10 వరకు జరిగిన ఉత్సవాలు ఒక మైలురాయిగా నిలిచాయి. ఆ సమయంలో ధర్మపురి శ్రీమఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి పర్యవేక్షణలో గోదావరి నదీ తీరాన అత్యంత వైభవంగా నిర్వహించిన 'శతచండీ సహిత ఋగ్వేద సంహితా యాగం' ఆధ్యాత్మిక లోకాన్ని ఎంతగానో ఆకర్షించింది. విశేషమేమిటంటే, అప్పట్లో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని అగ్రభాగాన నిలిచి నడిపిస్తున్న అప్పటి టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ యాగానికి రాజకీయాలకతీతంగా పూర్తి అండదండలు అందించారు. పార్టీ నిధుల నుండి లక్షలాది రూపాయల విరాళాన్ని సమకూర్చడమే కాకుండా, పుష్కరాల తొలి రోజే సతీసమేతంగా ధర్మపురి ఘాట్‌లో పవిత్ర స్నానమాచరించారు. ఆ సమయంలో ఆయన "ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలి" అని గోదావరి తల్లికి మొక్కుకోవడం, ఆ తర్వాతి కాలంలో అది సాకారం కావడం గమనార్హం.

కాలక్రమంలో ఉద్యమం ఫలించి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత, తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ తన పూర్వ సంకల్పాన్ని మరువలేదు. సరిగ్గా 12 ఏళ్లకు, అంటే 2015 జూలై 14 నుంచి 25 వరకు జరిగిన 'గోదావరి మహా పుష్కరాల' (ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే బృహత్తర సంప్రదాయం) సందర్భంగా ఆయన ధర్మపురి క్షేత్రాన్ని ఎంచుకుని ప్రారంభ స్నాన సంకల్పం చేయడం విశేషం. గోదావరి తల్లికి కృతజ్ఞతగా సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నాడు తాము మొక్కుకున్న మొక్కుబడి కింద ఒక అద్భుతమైన స్వర్ణకంకణాన్ని తయారు చేయించి తెచ్చారు. ఆ స్వర్ణకంకణాన్ని దేవస్థాన ఆస్థాన వేదపండితుని హస్తానికి స్వయంగా తొడిగి తన భక్తిని చాటుకున్నారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌గా ఉన్న కొప్పుల ఈశ్వర్ చొరవతో ధర్మపురి రూపురేఖలు మార్చడానికి భారీగా నిధులు మంజూరయ్యాయి. స్నానఘట్టాల విస్తరణ, రహదారుల వెడల్పు, తాత్కాలిక వసతులు, పారిశుధ్య ఏర్పాట్లు ముమ్మరంగా సాగాయి. అయితే, భక్తుల సంఖ్య అంచనాలను మించిపోవడంతో 2015 మహా పుష్కరాలు పాలకులకు, అధికారులకు ఒక పెద్ద పరీక్షగా మారాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలంగాణలోని వివిధ గోదావరి ఘాట్లకు దాదాపు ఐదు కోట్లకు పైగా భక్తులు తరలిరాగా, అందులో అత్యధిక శాతం మంది ధర్మపురి క్షేత్రానికే పోటెత్తారు. ఫలితంగా ధర్మపురి పరిసర ప్రాంతాలలో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయింది. ఎంతలా అంటే, అప్పటి మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఈటెల రాజేందర్ వంటి ప్రముఖులే సాధారణ ప్రజలతో పాటు గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుపోవాల్సి వచ్చింది. ఈ సంఘటనలు భవిష్యత్తులో రాబోయే పుష్కరాల కోసం తాత్కాలిక ఏర్పాట్లు సరిపోవని, శాశ్వత మౌలిక వసతుల కల్పన, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళికలు ఎంత అత్యవసరమో స్పష్టమైన పాఠాలను నేర్పాయి.

ఈ గత అనుభవాలు, సవాళ్ల నేపథ్యంలో గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు అత్యంత వైభవంగా జరగబోయే రాబోయే గోదావరి పుష్కరాల కోసం ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభం కావడం శుభపరిణామం. ప్రస్తుత జగిత్యాల జిల్లా పరిధిలోని ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గతంలో ఎదురైన రద్దీ సమస్యలను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలతో ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి నివేదించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అందులో మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను కీలక సభ్యునిగా నియమించింది. దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి, దేవాదాయ కమిషనర్, ఆలయ స్థపతి, ఆగమ సలహాదారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన అధికారుల బృందం ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలు జరిపి, ఘాట్ల విస్తరణ, శాశ్వత పార్కింగ్ స్థలాల గుర్తింపు, తాగునీరు, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై నివేదికలను సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ధర్మపురినే కాకుండా, బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న యావత్ గోదావరి పరివాహక ప్రాంతాన్ని ఒకే మాలగా అనుసంధానిస్తూ సమగ్ర ఆధ్యాత్మిక పర్యాటక కారిడార్‌గా మార్చాలని సంకల్పించింది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా బాసర జ్ఞానసరస్వతి ఆలయాన్ని, కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రాన్ని సందర్శించి పనులను సమీక్షించారు. శనివారం ధర్మపురి సమీపంలోని గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం కూడా ఈ వ్యూహాత్మక అభివృద్ధిలో భాగమేనని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే, బాసర, కాళేశ్వరం, భద్రాచలం క్షేత్రాలకు అందుతున్న ప్రచారం, నిధుల ప్రకటనల జోరుతో పోలిస్తే, ధర్మపురి క్షేత్రానికి సంబంధించి ఇంకా నిర్దిష్టమైన మాస్టర్ ప్లాన్, కేటాయించే నిధుల అధికారిక వివరాలు పూర్తిస్థాయిలో బహిర్గతం కాకపోవడం స్థానిక భక్తులు, ఆలయాభిమానులలో కొంత ఆందోళనను, అసంతృప్తిని కలిగిస్తోంది. 'దక్షిణకాశి' అనే సముచిత గౌరవానికి తగ్గట్టుగా ధర్మపురిలో నదీ తీర రక్షణ గోడలు (రిటైనింగ్ వాల్స్), శాశ్వత భక్త నివాస సముదాయాలు, ఆధునిక శ్మశాన వాటికలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి పటిష్టమైన పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభం కావాలని క్షేత్రవాసులు కోరుతున్నారు.

నిజానికి, గోదావరి పుష్కరాలు అనేవి కేవలం పన్నెండు రోజుల పాటు జరిగే ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదు. అవి ఆయా ప్రాంతాల సాంస్కృతిక వైభవాన్ని చాటడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, పర్యాటక రంగాన్ని విస్తరించడానికి మరియు వందలాది మందికి ఉపాధి కల్పించడానికి లభించే ఒక అద్భుతమైన సువర్ణావకాశం. గతకాలపు లోపాలను అధిగమిస్తూ, రాబోయే కాలపు భక్తుల రద్దీ అంచనాలకు తగినట్లుగా ముందస్తు వ్యూహాలతో అడుగులు వేయాల్సి ఉంది. ప్రభుత్వం, దేవాదాయ శాఖ, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు భక్తజనం సమన్వయంతో కదిలి, ధర్మపురిని ఒక అంతర్జాతీయ స్థాయి యాత్రా కేంద్రంగా తీర్చిదిద్దగలిగితే, రాబోయే 2027 గోదావరి పుష్కరాలు తెలంగాణ నూతన చరిత్రలో పవిత్రమైన, శాశ్వతమైన విజయ అధ్యాయంగా నిలిచిపోవడం ఖాయం.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

## జ్ఞాపకాలను పదిలం చేసేది ఫోటోగ్రఫీ



- ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..
- ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**కరీంనగర్, ఆగస్టు19(సింగిడి):** అందమైన జ్ఞాపకాలు, మధుర అనుభూతులు, విలువైన ఘట్టాలను చిరకాలం పదిలంగా ఉంచేదే ఫోటోగ్రఫీ అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా భగత్‌నగర్‌లోని డిప్యూటీ మేయర్ శిబిర కార్యాలయంలో గాలిపెల్లి రవివర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ ఆధునిక జీవనంలో ఫోటోగ్రఫీకి విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఫోటోలు చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపించడమే కాకుండా, చారిత్రక ఆనవాళ్లను భద్రపరుస్తాయని పేర్కొన్నారు. సమాజాన్ని చైతన్యపరిచడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర కీలకమని కొనియాడారు. కరీంనగర్ జిల్లాలోని ఫోటో, వీడియో చిత్రీకరణ రంగానికి చెందిన వారందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం

- ఆగస్టు 27న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో మహాధర్నా
- టీఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి



**కరీంనగర్, ఆగస్టు19(సింగిడి ):** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శులు ఏలూరు శ్రీనివాసరావు, ముజీబ్ హుస్సేన్ తదితరుల పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగులకు వేతన సవరణ సంఘం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాలను విడుదల చేయాలని, సహాయక పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య కార్డుల్లోని లోపాలను సవరించి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని కోరారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఆగస్టు 27న కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా, సెప్టెంబర్ 1న పింఛను విద్రోహ దినం సందర్భంగా నిరసన, సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు, పెన్షనర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, తమ న్యాయమైన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు, రక్షణ, పారిశుద్ధ్యం, వైద్యం, విపత్తుల సమయంలో సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని తెలిపారు. అలాంటి ఉద్యోగులకు వేతన భద్రత, ఆరోగ్య భద్రత, పింఛను భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని కోరుతూ.. "మా మౌనం బలహీనత కాదు.. మా సహనం చేతకానితనం కాదు. మా విధేయతను దుర్వినియోగం చేయవద్దు" అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను గౌరవించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. "మేము ప్రభుత్వానికి, ప్రజలకు, అభివృద్ధికి వ్యతిరేకం కాదు. అన్యాయానికి మాత్రమే వ్యతిరేకం. మా సేవకు గౌరవం, జీతాలకు భద్రత, కుటుంబాలకు ఆరోగ్య భద్రత, వృద్ధాప్యానికి పింఛను భద్రత కావాలి" అని దారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.
ఆగస్టు 27న కరీంనగర్ కలెక్టరేట్ ధర్నా, సెప్టెంబర్ 1న పింఛను విద్రోహ దినం నిరసన, సెప్టెంబర్ 10న హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

## మహాముత్తారంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు ఘన స్వాగతం

**అమెరికా పర్యటన అనంతరం తొలిసారి మండలానికి రాక..**

**బైక్ ర్యాలీతో భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు**



**మహాముత్తారం, ఆగస్టు 19 (సింగిడి):** అమెరికా పర్యటన అనంతరం తొలిసారిగా మహాముత్తారం మండలానికి విచ్చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో పుట్ట మధూకర్‌కు ఆత్మీయ స్వాగతం పలికి, పూలదండలతో అభిమానం చాటుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నినాదాలతో మహాముత్తారం మండల కేంద్రం సందడిగా మారింది. పుట్ట మధూకర్‌కు ఘన స్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడంతో మండలంలో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కనిపించింది. మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రియతమ నాయకుడిపై అభిమానాన్ని చాటుకున్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలి

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు అంబేద్కర్ యువజన సంఘం వినతి**



**మహాముత్తారం, ఆగస్టు 19 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల కమిటీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. మహాముత్తారం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం విషయంలో గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి, జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మండలంలో దళితుల అభివృద్ధి, సామాజిక చైతన్యానికి అంబేద్కర్ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి, నిర్మాణ పనులకు సహకరించాలని కమిషన్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల కమిటీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి

- ప్రతి డివిజన్‌కు సమానంగా నిధులు
- పారిశుద్ధ్యం లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకదృష్టి
- మాజీ మంత్రి గంగుల కమలాకర్




**కరీంనగర్, ఆగస్టు19(సింగిడి):** నగర అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నగర అభివృద్ధిపై గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నగరంలోని ప్రజా సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలోని విద్యుత్ సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు కేటాయించాలని అన్నారు. స్మార్ట్ సిటీ, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, పట్టణ సవాళ్ల నిధులను ఏ ఒక్క డివిజన్‌కే పరిమితం చేయకుండా అన్ని డివిజన్లకు సమానంగా కేటాయించి సమగ్ర అభివృద్ధి చేపట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కాలం మారినా మధుర జ్ఞాపకాలను భద్రపరిచే కళ ఫోటోగ్రఫీ

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**



**జమ్మికుంట, ఆగస్టు 19 (సింగిడి):** కాలం ఎంత వేగంగా గడిచిపోయినా తీపి మధుర జ్ఞాపకాలను పదిలంగా భద్రపరిచే అద్భుతమైన కళ ఫోటోగ్రఫీ అని, ప్రపంచాన్ని ఒక కొత్త కోణంలో సమాజానికి చూపించే శక్తి ఒక్క ఫోటోగ్రాఫర్‌కే ఉందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కొనియాడారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ పరిధిలోని డి.ఎం.ఆర్ బ్యాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్మన్ పాల్గొని ఫోటో గ్రాఫర్లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గం, పట్టణ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ఫోటో వెయ్యి జ్ఞాపకాలను, ఎన్నో భావోద్వేగాలను మన కళ్లముందు నిలుపుతుందని, మానవ జీవితంలో ప్రతీ ముఖ్య ఘట్టాన్ని పదిలపరిచే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, స్థానిక ఎస్.ఐ, ఫోటోగ్రాఫర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, జమ్మికుంట ప్రెసిడెంట్ ముస్తఫా, ప్రతినిధులు శివకుమార్, నాగరాజు, అనిల్ కుమార్, బిట్ల తిరుపతి, కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**మహాముత్తారం, ఆగస్టు 19 (సింగిడి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ శాతవాహన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల సభ్యుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి ఆద్యుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి, సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, ఉపాధ్యక్షుడు ఎండీ షాజహాన్, ప్రధాన కార్యదర్శి పారిపల్లి ప్రశాంత్, కోశాధికారి గజ్జల నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ గులాం పాషా, జిల్లా కార్యవర్గ సభ్యుడు బౌతు రాజకుమార్, సభ్యులు తాళ్లపల్లి నాగరాజు, బాసిక రాజేష్, బంధం శివ, కందుగుల రాజన్న, మల్లికార్జున్, మహిళా ఫోటోగ్రాఫర్ ఎండీ అజీమా తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం చేస్తే రాజకీయం చేయడం సిగ్గుచేటు



**మహాముత్తారం, ఆగస్టు 19 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగి కుటుంబం బాధలో ఉంటే దానిని రాజకీయంగా చిత్రీకరించడం సిగ్గుచేటని మహాముత్తారం యువ మోర్చా అధ్యక్షుడు నవీన్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదం విషయం రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి, చల్లా నారాయణరెడ్డి దృష్టికి వెళ్లడంతో బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, వెంటనే ఆర్థిక సాయం అందించి నష్టపరిహారం ఇవ్వడంతో పాటు మూడు, నాలుగు నెలల్లో ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తాము కోరినట్లు నవీన్ నాయక్ తెలిపారు. అయితే ఈ విషయాన్ని రాజకీయంగా మలిచి మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మహాముత్తారం మండలంలో అభివృద్ధి పనులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాటిపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర నాయకత్వాన్ని, కేంద్ర మంత్రులను ప్రశ్నించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ములుగుపల్లి బీజేపీ వార్డు సభ్యుడు అనిల్‌రెడ్డి, నరేందర్, రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (సింగిడి):** రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లిలోని సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాల రాజన్న భవన్‌లో బుధవారం రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కులను, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఆదివాసీలు జల్, జంగల్, జమీన్, ఆత్మగౌరవం కోసం ఎన్నో పోరాటాలు సాగించారని, ఆయా ఉద్యమాలపై అణచివేత కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. శ్రమ దోపిడీ, కుల, మత వివక్షకు వ్యతిరేకంగా సామాజిక మార్పు కోసం వివిధ రాజకీయ, ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న కార్యకర్తలు, రచయితలు, మేధావులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులపై అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లలో నిర్బంధిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా ఆదివాసీ రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, ముస్లిం మైనారిటీ రాజకీయ ఖైదీలపై నమోదు చేసిన అక్రమ యూఏపీఏ కేసులను ఎత్తివేయాలని, తెలంగాణ ఉద్యమకారులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. యూఏపీఏ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 29న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు, విద్యావంతులు, ఉద్యమకారులు పెద్దసంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు కామెరా గట్టయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, తెలంగాణ రైతు పోరాటం వేదిక రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ దుబాసి పార్వతి, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు రాదండి దేవేందర్, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య నాయకుడు అయిత బాపు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో 444.75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

**సివిల్ సప్లైస్, రెవెన్యూ శాఖల సంయుక్త దాడులు**

**ముగ్గురిపై చర్యలకు రంగం సిద్ధం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 19 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని పాత రైస్ మిల్ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచినట్లు అనుమానిస్తున్న 444.75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సివిల్ సప్లైస్, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 18న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్ రాజు పాత రైస్ మిల్ గోడౌన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ పెద్ద మొత్తంలో బియ్యం బస్తాలు గుర్తించడంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం డీఎం అండ్ డీఎస్ఓ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బియ్యం పీడీఎస్ బియ్యంగా ప్రాథమికంగా నిర్ధారించారు. బుధవారం ఉదయం సుమారు 7 గంటలకు పంచనామా నిర్వహించి బియ్యం బస్తాలను లెక్కించి తూకం వేయగా మొత్తం 444.75 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బియ్యాన్ని అధికారికంగా స్వాధీనం చేసుకుని, తదుపరి ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చే వరకు భద్రతా పరిరక్షణ కోసం మారుతి ఇండస్ట్రీస్ రైస్ మిల్‌లో భద్రపరిచారు.

**ముగ్గురి ప్రమేయంపై విచారణ**

ఈ కేసులో వాహన యజమాని, కమ్ డ్రైవర్ తూర్పాటి శ్రీనివాస్, పాత రైస్ మిల్ గోడౌన్ యజమాని శ్రీనివాస్, సాంబశివుడు తదితరుల ప్రమేయంపై అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

ఈ సంయుక్త తనిఖీల్లో సివిల్ సప్లైస్ ఇన్‌స్పెక్టర్, టెక్నికల్ అసిస్టెంట్ రాహుల్, డీసీఎస్ఓ, డీఎం సివిల్ సప్లై అధికారులు, రేగొండ ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, రవాణా చేయడం, దారి మళ్లించడం చట్టరీత్యా నేరమని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై 1955తో పాటు వర్తించే పీడీఎస్ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# నడిరోడ్డుపై గోమాతలు.. ప్రయాణికులకు తప్పనితిప్పలు

- మున్సిపల్ అధికారులు స్పందించి గోషాలను ఏర్పాటు చేయాలి
- పట్టణ ప్రజల విజ్ఞప్తి




**జమ్మికుంట, ఆగస్టు 19 (సింగిడి) :** కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో ప్రతిరోజు రాత్రి సమయంలో నడిరోడ్డుపై గోమాతలు ఉండడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద పదుల సంఖ్యలో గోమాతలు నడిరోడ్డుపై విశ్రమిస్తూ వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. కొన్నిసార్లు రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు సైతం రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై ఉన్న గోమాతలకు గో సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజల డిమాండ్ చేస్తున్నారు. బుధవారం రాత్రి నడిరోడ్డుపై గోమాతలు ఉండడంతో అటువైపుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో ఒక వాహనంపై ఉన్న చిన్న పిల్లలకు స్వల్ప గాయాలు అయ్యాయి. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి గోమాతలను సంరక్షించి ప్రయాణికులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని పట్టణ ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు 19 (సింగిడి):** ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షు లు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లాఉపాధ్యక్షుల చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జమ్మికుంట లోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయం బొమ్మల గుడిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో జమ్మికుంట మండలంలోనిలోని పలువురు ఫోటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవ గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, సమాజానికి నిత్యం సేవనందిస్తున్న ఫోటోగ్రాఫర్లు కేవలం కళాకారులు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కలిగి ఉంటారని తెలిపారు. ప్రతి ఏటా ఆగస్టు 19న వచ్చే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర. రచ్చ గణేష్. బి కే వెంకన్న. విజయగిరి రాంబాబు. బిట్ల తిరుపతి. గండి రంజిత్ కుమార్ కొక్కుల శ్రీరాములు. కోటగిరి కుమార్. పంజాల గణేష్. భాస్కర్. సత్యం. రాజు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 19 (సింగిడి):** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. మలహార్ మండలం తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న సేవలు, మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాము, తేలు కాటుకు అవసరమైన అత్యవసర ఔషధాలను అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్



కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ, భూ వివరాలు, పెండింగ్ అంశాలు, రైతులకు సంబంధించిన సమస్యలు, పరిష్కరించాల్సిన అంశాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. భూ సేకరణకు సంబంధించిన ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాడిచర్ల డేంజర్ జోన్‌కు సంబంధించిన విచారణ అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. విచారణకు సంబంధించిన రికార్డులు, నివేదికలు, పెండింగ్ అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని

### భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ అంతకముందు కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థినుల వసతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం, భద్రత, క్రీడలు తదితర సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ వంట సిబ్బందిని అభినందించారు. కలెక్టర్ వెంట కాటారం ఆర్డీఓ రవీందర్, డీఈఓ రాజేందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ రవి కుమార్, డిటి ఇమామ్ బాషా, వైద్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 19 (సింగిడి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి న్యాయవాదులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల పక్షాన పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం ఆనాటి మొఘల్ పాలకుల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని తెలిపారు. జనగామ జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్, తన కులవృత్తిని కొనసాగిస్తూనే ఆనాటి పాలకుల అణచివేత, అవమానాలకు వ్యతిరేకంగా బహుజనులను ఏకతాటిపైకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. చిన్న సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని అనేక కోటలను జయించి తన వీరత్వాన్ని చాటుకున్నారని అన్నారు. గోల్కొండ కోటను సైతం స్వాధీనం చేసుకుని తన పరాక్రమాన్ని, ఆత్మగౌరవాన్ని చాటుకున్న వీరుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, బహుజనుల ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సురేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, లేడీ జాయింట్ సెక్రటరీ కంప అక్షయ, ట్రెజరర్ ఇందారపు శివకుమార్, లేడీ ఈసీ మెంబర్ వసంత, న్యాయవాదులు పైతర అజయ్, రాకేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.


## హనుమకొండ డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి



**హనుమకొండ, ఆగస్టు 19 (సింగిడి):** హనుమకొండ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా బండి పల్లవి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు డీపీఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. నూతనంగా డీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన బండి పల్లవికి పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వర్ణగిరిలో నృత్య ప్రదర్శన

## అలరించిన చిన్నారి మహోన్నత




**మిర్యాలగూడ, ఆగస్టు 19 (సింగిడి):** పట్టణానికి చెందిన సిరిసిరిమువ్వ నాట్యాలయ గురువు కల కొండ రాము ఆధ్వర్యంలో చిన్నారులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని కళాభారతిలో జరిగిన నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనభరిచిన మిర్యాలగూడ పట్టణానికి చెందిన రాగిరెడ్డి నవీన్ రెడ్డి సరితల కుమార్తె మహోన్నతకు మెమొంటో ను ఆలయ కమిటీ వారు అందజేశారు. కమిటీ వారి ద్వారా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు వచ్చిన భక్తులను ఆకర్షించుకున్నారు.

## అడవి దేవులపల్లికి బస్సులు నడపాలని వినతి



**మిర్యాలగూడ, ఆగస్టు 19 (సింగిడి):** మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి యధావిధిగా ఉదయం 8 గంటలకు అడవిదేవులపల్లికి తప్పనిసరిగా బస్సు నడపాలని కోరుతూ ప్రయాణికులు ఉదయం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. కొన్ని సంవత్సరాల నుంచి మిర్యాలగూడ నుంచి అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8 గంటలకు బస్సు నడిపే వారని ఇటీవల బస్సు నడిపే సమయాన్ని ఉదయం 8:30 నిమిషాలకు మార్చారని, తద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సు నడిపితే మండల పరిధిలోని పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి చేరుతారని, బస్సు వేళలు మార్పుకు ఒత్తిడి ఉందని సాకు చెప్పి బస్సు నడిచే వేళలు మార్చడం సరికాదని, అనైతికమని వారు వాపోయారు. అదేవిధంగా అడవిదేవులపల్లి మండల కేంద్రం నుంచి ప్రతి రోజు నడిచే విధంగా సాయంత్రం 4:20 గంటల వరకు మిర్యాలగూడకు బస్సు నడిచే విధంగా చూడాలని మార్పులు చేసి ఇబ్బందులకు గురి చేయవద్దని వారు అధికారులకు కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే..! ప్రయాణి కుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు వేళలు చేసిన మార్పులను ఉపసంహరించుకొని, యధావిధిగా అడవి దేవులపల్లి మండల కేంద్రానికి ఉదయం 8:00 గంటలకు బస్సులు నడిపించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం



**మహాదేవపూర్, ఆగస్టు 19 (సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన కట్కం అశోక్‌ను మండల ఫర్టిలైజర్ యూనియన్ ఆధ్వర్యంలో పుష్పగుంచాన్ని అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల యూనియన్ అధ్యక్షుడు కడార్ల శంకర్ మాట్లాడుతూ రైతులు, వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యూనియన్ సభ్యులు కొంతం సంపత్, రాజ్ కుమార్, తడుకల సంపత్, వెంకట్ రెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్, రమాదేవి పాల్గొన్నారు.

# ఒక్కొక్క విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని సంరక్షించాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, ఆగస్టు 19 (సింగిడి):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక్కొక్క వైద్య విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని బాధ్యతగా వాటిని సంరక్షించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల యాజమాన్యం సహకారంతో కాకతీయ వైద్య కళాశాల ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. కస్తూరి శ్రీధర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చెంకన్న, అటవీ శాఖ అధికారులు, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహన్ దాస్, ప్రొఫెసర్లు, సీనియర్ వైద్యులు, పూర్వ విద్యార్థులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో వెయ్యికి పైగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే భావనతో మొక్కలను కాపాడితే అవే మనలను కాపాడతాయని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. తాము వైద్యకళాశాలలో ఐదేళ్లు చదువు పూర్తి చేసే సమయానికి, తాము దత్తత తీసుకున్న మొక్క కూడా ఐదేళ్ల పాటు పెరిగి పెద్దదిగా మారేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడంతో పాటు అనేక వ్యాధులను నివారించేందుకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అటవీ శాఖ అధికారులు, ముఖ్యంగా ముకుందరెడ్డి, పుల్లశెట్టి, లక్ష్మారెడ్డి తదితరులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, కాకతీయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలతో ఇంత బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, కళాశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. నగరంలో భవిష్యత్తులో బహిరంగ ప్రదేశాలు తగ్గిపోయే పరిస్థితుల్లో కళాశాల ప్రాంగణం నగరానికి కీలకమైన గ్రీన్ లంగ్ స్పేస్‌గా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించి బతికించడం అంతకంటే ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం నాటిన మొక్కలను కనీసం వచ్చే ఏడాది వరకు జాగ్రత్తగా సంరక్షిస్తే వాటి మనుగడ శాతం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. మొక్కలను క్రమం తప్పకుండా నీరు అందించేందుకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు సంబంధిత శాఖలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కాకతీయ వైద్య కళాశాల వంటి విద్యాసంస్థల్లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను విద్యార్థులు, కళాశాల యాజమాన్యం తీసుకోవాలని అధికారులు సూచించారు.

## ఉత్తమ వైద్యుడిగా పురస్కారం పొందిన డాక్టర్ దశరథ్‌కు సన్మానం



**కోదాడ, ఆగస్టు 19 (సింగిడి):** కోదాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దశరథ్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పురస్కారం అందుకున్న సందర్భంగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గంధంవారి రమేష్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాల్లో డాక్టర్ దశరథ్ ఉద్యమకారుడిగా చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రస్తుతం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రి సేవలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పురస్కారం అందుకోవడం అభినందనీయమన్నారు. డాక్టర్ దశరథ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా సీనియర్ నాయకుడు కుక్కడపు బాబు, చిలుకూరు మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల అధ్యక్షుడు సైదులు నాయక్, జనార్ధన్‌రావు, గోపాల్, పగిడిపర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.66 కోట్ల వడ్డీ మాఫీ సంఘాల్లో జమ

- ప్రతి నియోజకవర్గానికి మహిళా సమైఖ్యలకు పెట్రోల్ బంక్‌లు
- జిల్లాకు అల్వాల్ చండూరులో సోలార్ ప్రాజెక్టుల
- నల్గొండ జిల్లా డి.ఆర్.డి.ఏ. పిడి. శేఖర్ రెడ్డి



**మిర్యాలగూడ, ఆగస్టు 19 (సింగిడి):** నల్గొండ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళ సమైక్యలకు పెట్రోల్ బంకులు నడిపేందుకు ఇవ్వనున్నామని జిల్లా డిఆర్డిఏ పిడి వై. శేఖర్ రెడ్డి తెలిపారు. మిర్యాలగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఇందిరా మహిళా శక్తి, జిల్లా మహిళా సమైక్య ద్వారా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారని, మంచిగా నడుస్తుందని త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకులు హెచ్పిసిఎల్, బిపిఎల్, ఐ ఓ సి ఎల్, కంపెనీలలో ప్రభుత్వ నిబంధనలకు అనుసారంగా ముందుకు వచ్చిన వారికి బంకులు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళా సమైక్య సభ్యులు రెండు షిఫ్ట్ ల ద్వారా బంకులలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. పెట్రోల్ బంకులు దేవరకొండ చండూర్ నకిరేకల్ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ అనుముల ఏర్పాటు చేయనున్నామని, రెవెన్యూ శాఖ ప్రభుత్వ స్థలం కేటాయించిన తదుపరి బంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. తడకమళ్ళ లో బంకు ఏర్పాటు స్థల పరిశీలన మంగళవారం చేయడం జరిగిందన్నారు. నల్గొండ నియోజకవర్గ పరిధిలోని నల్గొండ కనేకల్ తిప్పర్తి మండలాల్లో మహిళా సమైక్యలకు రైస్ మిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి మండల సమైక్యకు ఒక ఆర్టీసీ బస్సు నడిపేందుకు ఇవ్వగా జిల్లాలో 30 బస్సులు మండల సమైక్యలకు ద్వారా నడుస్తున్నాయని ఇప్పటివరకు 70 వేల రూపాయలు ఆదాయం సమైక్యలకు వచ్చిందన్నారు. నల్గొండ జిల్లాకు రెండు సోలార్ ప్రాజెక్టులు మంజూరయ్యాయని ఆ ప్రాజెక్టులు సైతం మండల మహిళా సమైక్యలకు ద్వారా నడపనున్నామని తెలిపారు. జిల్లాలోని తిరుమలగిరి సాగర్ మండలంలోని అల్వాల్, చండూరు మండల కేంద్రంలో సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధాన్యం నిలువ చేసేందుకు మహిళా సమైక్యలకు గోదాములను నిర్మించి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మహిళా సమైక్య సంఘాల సభ్యులు లోన్ భీమా పాలసీ సౌకర్యం కల్పించడం జరిగిందని, ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించినట్లయితే రెండు లక్షలు, ప్రమాద బీమా పాలసీ లో సభ్యులు ఎవరైనా యాక్సిడెంట్ లో మరణించినట్లయితే 10 లక్షల రూపాయలు భీమా నగదును కుటుంబానికి చెల్లిస్తారని తెలిపారు. జిల్లాలో తొలతగా మహిళా సమైక్య సంఘం సభ్యులకు చిట్యాల మండల కేంద్రంలో హెల్త్ స్కీమును ప్రారంభించామని సంఘంలోని మహిళలందరికీ హెల్త్ చెకప్ పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. 2025 నవంబర్ నాటికి జిల్లాలో 66 కోట్లు వడ్డీ నగదు జమ అయిందని తెలిపారు. జిల్లా మహిళా సమైక్య ద్వారా జిల్లాలో కొత్తగా 90 సంఘాలు ఏర్పాటు చేయవలసి ఉందని, 18 నుంచి 60 సంవత్సరాల మహిళలు సంఘంలో సభ్యులుగా ఉంటారన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు టాయిలెట్ నిర్మాణం కొరకు 12,000 రూపాయలు అందజేస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమం ద్వారా 57 లక్షల మొక్కలను నాటేందుకు లక్ష్యం కాగా ఇప్పటికే వర్షాలు పడుతున్న మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మహిళా సమైక్య సంఘం సభ్యులందరికీ "వాట్సాప్ గ్రూప్" ద్వారా ప్రభుత్వం సంబంధించిన ప్రతి సమాచారం అందించడం జరుగుతుందన్నారు. మహిళా సంఘ సభ్యులు "యాప్" ద్వారా 48 గంటలలో లోన్ సౌకర్యం పొందే విధంగా వారికి అవగాహన సదస్సులు నిర్వహించి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీఓ రమేష్, ఏపీఎం దిలీప్, ఏపీవో సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంఘ నిధులపై విచారణ

## రూ.26 లక్షల దుర్వినియోగంపై ఆరోపణలు..

### విచారణకు హాజరుకాని అధ్యక్షుడు



**కోదాడ, ఆగస్టు 19 (సింగిడి):** అనంతగిరి మండలం వాయిల సింగవరం మత్స్య సహకార సంఘంలో రూ.26 లక్షల నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలు, అవినీతి ఆరోపణలపై విచారణ జరిగింది. సంఘ సభ్యులు కంటు కృష్ణ, రేవూరి శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మత్స్యశాఖ కమిషనర్ ఆదేశాలతో డిప్యూటీ డైరెక్టర్ సుజాత ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో విచారణ చేపట్టారు. సంఘ కార్యవర్గ సభ్యులు, సభ్యులను విచారించి వివరాలు సేకరించారు. 2016లో హైకోర్టు ఆదేశాలు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసిన ఫోర్‌మెన్ కమిటీ ఓపెన్ టెండర్ ద్వారా చేపలు విక్రయించగా రూ.26 లక్షలు సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని సూర్యాపేట జిల్లా మత్స్యశాఖ అధికారి ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాలో జమ చేశారు. అనంతరం కోర్టు ఆదేశాలతో సంఘ అధ్యక్షుడు కంటు నాగార్జున రూ.9 లక్షలు డ్రా చేయగా, మిగిలిన రూ.16 లక్షలు మత్స్యశాఖ ఖాతాలోనే ఉన్నట్లు వివరించారు. 2021లో నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత సంఘ ఖాతా ప్రారంభించి, రూ.16 లక్షలను అందులోకి బదిలీ చేయాలని మహాజనసభలో నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. అయితే సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, మహాజనసభ నిర్వహించకుండానే తప్పుడు తీర్మానాలతో ఆ మొత్తాన్ని డ్రా చేసి వినియోగించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి.

**విచారణకు రాని అధ్యక్షుడు!**

విచారణకు హాజరు కావాల్సిన అధ్యక్షుడు కంటు నాగార్జున అనారోగ్య కారణంతో గైర్హాజరయ్యారు. గత జూలై 18న కూడా తన భార్య అనారోగ్య కారణంగా విచారణకు హాజరుకాలేనని లేఖ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో రెండోసారి కూడా విచారణకు గైర్హాజరు కావడంపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సంఘ కార్యదర్శి, జాయింట్ చెక్ పవర్ కలిగిన కంటు నాగేశ్వరరావును అధికారులు విచారించారు. విచారణ విషయం తనకు ముందుగా తెలియదని, అధ్యక్షుడు నోటీసు ఇవ్వలేదని తెలిపారు. తన వద్ద ఉన్న ఆధారాలను శనివారం మత్స్యశాఖ కార్యాలయంలో అందజేస్తానన్నారు. గత ఐదేళ్లుగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించలేదని, సభ్యులకు సమాచారం లేకుండా నిధులు వినియోగించుకున్నారని పలువురు సభ్యులు ఆరోపించారు. సంఘానికి సంబంధించిన ఖాతా పుస్తకాలు, ఆడిట్ రికార్డులు, మినిట్స్, తీర్మానాల పుస్తకాలు తదితర కీలక రికార్డులు అధ్యక్షుడి వద్ద ఉన్నప్పటికీ అధికారులు స్వాధీనం చేసుకోలేదని వారు పేర్కొన్నారు. నూతన సభ్యత్వాల అంశం హైకోర్టు పరిధిలో ఉందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి తెలిపారు. ప్రస్తుతం అధ్యక్షుడిపై వచ్చిన ఆర్థిక అవకతవకలు, అక్రమ లావాదేవీల ఆరోపణలపైనే విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు. విచారణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ ఏడుకొండల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ జి. ఉపేందర్, సంఘ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# చదువుకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం

- గొండ్రియాల జడ్పీహెచ్ఎస్‌కు దాతల చేయూత
- విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, గొడుగులు.. ప్రోత్సాహక బహుమతులు
- రూ.లక్ష డిపాజిట్.. వడ్డీతో ఏటా పదో తరగతి ప్రతిభావంతులకు నగదు బహుమతులు



**కోదాడ, ఆగస్టు 19 (సింగిడి):** విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని గొండ్రియాల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. గొండ్రియాల గ్రామానికి చెందిన గుంటుపల్లి కృష్ణవేణి రామకృష్ణ తన అమ్మమ్మ పటేల్ సీతారామమ్మ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు రూ.70 వేల విలువైన స్టీల్ వాటర్ బాటిళ్లు, గొడుగులను అందజేశారు. దీంతోపాటు రూ.లక్షను స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. దానిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

**పాఠశాలకు పలువురి విరాళాలు**

పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు షేక్ రఫీ రూ.15 వేల విలువైన వాటర్ కూలర్‌ను అందజేశారు. రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయుడు లక్ష్మీనరసయ్య రూ.10 వేల విలువైన బీరువా, రూ.2 వేల విలువైన ఫ్యాన్‌ను పాఠశాలకు అందించారు. గ్రామవాసి పఠాన్ ఇమామ్‌ఖాన్ కూడా పాఠశాలకు అవసరమైన సామగ్రిని అందజేశారు.

**ప్రతిభావంతులకు నగదు బహుమతులు**

ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి పలువురు దాతలు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఉపాధ్యాయుడు రావెళ్ల శ్రీనివాస్ రూ.2 వేలు, ఉపాధ్యాయుడు నెల్లూరు శ్రీధర్ రూ.1,116, వాసిరెడ్డి రాము రూ.వెయ్యి నగదు బహుమతులను అందజేశారు. 500కు పైగా మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులకు ఉపాధ్యాయుడు బండ్ల కర్ణాకర్ ఐఐటీ అధ్యయన సామగ్రిని అందించారు. కొడారు సత్యనారాయణ, షేక్ మదర్ సాహెబ్ విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు.


**6 నుంచి 9వ తరగతి విద్యార్థులకూ ప్రోత్సాహం**

గత విద్యా సంవత్సరంలో 6 నుంచి 9వ తరగతుల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు కూడా దాతలు డిక్షనరీలను అందించారు. సామినేని ధన గోవర్ధన్, గంగూరి గంగయ్య, నెల్లూరి బుచ్చిరామయ్య, ప్రసాద్‌రావు, నెల్లూరి సరోజ--వెంకటేశ్వరరావు డిక్షనరీలను అందజేశారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు తల్లాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ కలకొండ లచ్చయ్య, ఉపసర్పంచ్ బండ్ల రమేష్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ గొట్టిముక్కుల లత, వార్డు సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు నాగమణి, రమాదేవి, గంగూలీ శ్రీను, విజయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, ఆగస్టు 19 (సింగిడి):** సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాచ్ పై అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి, హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ సామాజిక న్యాయ పోరాటాలలో, బహుజన రాజ్యాధికార సాధనలో స్వయం సమృద్ధ గ్రామీణ పరిపాలనలో సర్వాయి పాపన్న ప్రస్థానానికి అత్యున్నత చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. కుల, మత వివక్షలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమసమాజ స్థాపనకు బాటలు వేశారన్నారు. నగరంలో మహనీయుల విగ్రహాలను పెట్టేందుకు తప్పకుండా తమ వంతు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా



ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అన్నీ వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు జిల్లా యంత్రంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బ్యాంకు కాలనీ శాంతినగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం



**వరంగల్, ఆగస్టు 19 (సింగిడి):** గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోక డ్రైనేజీ రోడ్స్ లేని సెకండ్ బ్యాంకు కాలనీ శాంతినగర్ లో అభివృద్ధి పనులను కొండ దంపతుల ఆదేశం మేరకు మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ప్రారంభించారు. ఉదయం డ్రైనేజీ పనులను ప్రారంభించడం పట్ల కాలనీ అసోసియేషన్ సభ్యులు బొడ్ల రవీంద్రనాథ్, కె వి గోపాల్ రావు, దయాకర్ రావు, సతీష్, నూక శ్రీనివాస్, తదితరులు కుమార స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ హెర్బల్ టీలు తాగితే

# సూపర్ ఇమ్యూనిటీ చార్జ్



**చినుకులు పడుతుంటే వేడివేడిగా ఏదైనా తాగాలనిపించడం అందరికీ సహజమే. అయితే, ఈ వర్షాకాలంలో సాధారణ చాయ్, కాఫీలకు బదులుగా మన ఆరోగ్యానికి మేలు చేసే హెర్బల్ టీలను ఎంచుకోవడం చాలా ఉత్తమం. వర్షాలు పడే సమయంలో గాలిలో తేమ శాతం పెరిగి బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా వ్యాప్తి చెందుతాయి. దీనివల్ల రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు చాలా త్వరగా జలుబు, ఫ్లూ, గొంతు ఇన్ఫెక్షన్ల బారిన పడుతుంటారు. ఈ కాలానుగుణ వ్యాధుల నుండి మన శరీరాన్ని రక్షించుకోవడానికి మన వంటగదిలో దొరికే సహజసిద్ధమైన మూలికలతో తయారుచేసుకునే 3 రకాల హెర్బల్ టీలు అద్భుతంగా సహాయపడతాయి.**



మొదటిది అల్లం – పసుపు హెర్బల్ టీ . అల్లం , పసుపు రెండింటిలోనూ శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఒక గ్లాసు నీటిలో కొద్దిగా అల్లం ముక్క, పావు చెంచా పసుపు వేసి బాగా మరిగించాలి. ఆ నీటిని వడకట్టి, కొద్దిగా నిమ్మరసం, తేనె కలుపుకుని తాగాలి. ఇది శరీరంలో చేరిన హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడమే కాకుండా, గొంతు నొప్పి మరియు దగ్గు నుండి తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది.

రెండవది తులసి – మిరియాల కాషాయం టీ . ఆయుర్వేదంలో తులసికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. గుప్పెడు తులసి ఆకులు, నాలుగు దంచిన మిరియాలు, చిన్న ముక్క దాల్చినచెక్కను నీటిలో వేసి సగం అయ్యే వరకు మరిగించాలి. ఈ టీ తాగడం వల్ల శ్వాసకోశ వ్యవస్థ క్లియర్ అవుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వైరల్ జ్వరాలను నివారించడంలో ఈ టీ రక్షణ కవచంలా పనిచేస్తుంది.

మూడవది పుదీనా – (గ్రీన్ టీ). గ్రీన్ టీ ఆకులతో పాటు కొన్ని తాజా పుదీనా ఆకులను వేసి ఈ టీ తయారుచేసుకోవాలి. పుదీనాలో ఉండే మెంతాల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వర్షాకాలంలో వచ్చే కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలను దూరం చేయడంతో పాటు, ఇందులోని యాంటీ మైక్రోబయాల్ గుణాలు ఇన్ఫెక్షన్ల నుండి ఉపశమనాన్ని ఇస్తాయి. రోజుకు ఒక్కసారైనా ఈ హెర్బల్ టీలను మీ దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల ఈ వర్షాకాలాన్ని ఎలాంటి అనారోగ్యాలు లేకుండా హాయిగా ఆస్వాదించవచ్చు.



## ఫ్యాన్ వేసుకుని యోగా చేస్తున్నారా..?

### ఇది మస్ట్‌గా తెలుసుకోండి!

ఈరోజుల్లో చాలా మంది ఫిట్‌నెస్ కోసం, మానసిక ప్రశాంతత కోసం ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం వంటివి చేస్తున్నారు. అయితే యోగాను ప్రశాంతమైన ఆరుబయట వాతావరణంలో (బాల్కనీ లేదా మేడ పైన) చేసుకుంటే చాలా మంచిది.

కానీ నగరాల్లో ఉండే స్థలాభావ పరిస్థితులు, లేదా దోమల భయం వల్ల చాలా మంది తమ ఇళ్ల లోపలే యోగా చేయాల్సి వస్తోంది.



అలా గదిలో యోగా చేసేటప్పుడు ఉక్కపోతగా అనిపించడమో లేదా చెమటలు పట్టడమో జరుగుతుందని చాలా మంది ఫ్యాన్ లేదా ఏసీ వేసుకుంటారు. అయితే ఫ్యాన్ లేదా ఏసీ వేసుకుని యోగా చేయడానికి ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తప్పుబడుతున్నారు. ఇలా యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ప్రయోజనాల కంటే నష్టాలే ఎక్కువంటున్నారు.

**ఫ్యాన్ కింద యోగా చేయడం వల్ల జరిగే నష్టం ఏమిటి?**

మనం యోగా లేదా ప్రాణాయామం చేసేటప్పుడు శరీరం లోపల వేడి పుడుతుంది. ఈ వేడి వల్ల శరీరంలోని వ్యర్థాలన్నీ చెమట రూపంలో బయటకు విసర్జించబడతాయి. ఇది ఒక సహజమైన డీటాక్స్ ప్రక్రియ. మీరు ఫ్యాన్ వేసుకోవడం వల్ల వచ్చే గాలికి చర్మం చల్లబడుతుంది. దీనివల్ల శరీరానికి పట్టాల్సిన చెమట పట్టదు.. వ్యర్థాలు లోపల నుండి బయటకు పోయే ప్రక్రియ చాలా స్లో అయిపోతుంది.

మనం ఉద్యోగాలు, వ్యాపారాల వల్ల రోజంతా ఏసీలు లేదా ఫ్యాన్ల కిందే కూర్చుంటాం. కనీసం యోగా చేసే ఆ అరగంట, గంట సేపైనా శరీరానికి చెమట పట్టక పోతే లోపలి వ్యర్థాలు బయటకు వెళ్లే పరిస్థితి ఉండదు.

మీరు గదిలో యోగా చేస్తున్నప్పుడు ఫ్యాన్ వేసుకోకుండా గది కిటికీలు, తలుపులు తెరిచి ఉంచడం మంచిది. దీనివల్ల గాలి లోపలికి, బయటికి ప్రవహిస్తూ ఉంటుంది.

ఫ్యాన్ లేకుండా యోగా చేసినప్పుడు చాలా చెమట పడుతుంది. ఈ చెమట వల్ల బాడీ డీటాక్స్ అయి, శరీరం లోపల పరిశుభ్రత పెరుగుతుంది. ఫలితంగా మీ ఒంటి దుర్వాసనలు తగ్గి, రోజంతా చాలా ఫ్రెష్‌గా, యాక్టివ్‌గా అనిపిస్తుంది.

శరీరం లోపలి వ్యర్థాలు బయటకు పోవాలంటే శరీరానికి చెమటలు పట్టాలి. కాబట్టి, ఇకపై యోగా లేదా ప్రాణాయామం చేసేటప్పుడు ఫ్యాన్లు వేసుకోకుండా చేసేందుకు ప్రయత్నించండి.



## అమ్మమ్మల కాలం నాటి ఆకుల స్నాక్స్ ..

### ఇలా చేసి పిల్లలకు పెడితే బయట జంక్ ఫుడ్ జోలికే వెళ్లరు!

**కావాల్సిన పదార్థాలు:**
ఒక కప్పు గోధుమ పిండి , ఒక కప్పు మెంతికూర , రెండు టేబుల్ స్పూన్స్ బియ్యపు పిండి, రెండు టేబుల్ స్పూన్స్ నెయ్యి, ఒక టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి పేస్ట్ , ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర , రుచికి సరిపడా ఉప్పు, అర టేబుల్ స్పూన్ కారం పొడి , అర టీ స్పూన్ నువ్వులు , తగినన్ని నీరు కూడా తీసుకోవాలి

**గోధుమ పిండి, మెంతి కూర బిస్కెట్స్ తయారీ విధానం:**
ముందుగా మెంతికూరను కూరను తీసుకుని వాటిని శుభ్రంగా కడిగి తరిగి పక్కన పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ఒక టేబుల్ స్పూన్ గోధుమ పిండి, ఒక టేబుల్ స్పూన్ బియ్యపు పిండి, రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ కారం, అర టేబుల్ స్పూన్ జీలకర్ర, నువ్వులు వేసి బాగా కలుపుకోవాలి

గోధుమ పిండి, మెంతి కూర బిస్కెట్స్ స్టెప్ – 1: ఇప్పుడు దీనిలో తరిమిన మెంతికూర, ఇంకా దీనిలో నెయ్యి లేదా వెన్న వేసి



చేత్తోనే మంచిగా కలుపుకోవాలి. ఇంకా దీనిలో కొద్దిగా నీరు పోస్తూ చపాతీ పిండిలాగా కలుపుకుని పక్కన పెట్టుకోవాలి. ఈ పిండిని ఇలాగే 10 నిమిషాలు మూతపెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత పిండిని తీసుకుని బిస్కెట్ లాగా చేసుకోవాలి.

**గోధుమ పిండి, మెంతికూర బిస్కెట్స్ స్టెప్ – 2 :**

ఇంకా మీ ఇంట్లో ఓవెన్ ఉంటే 180డిగ్రీల వద్ద 15–20 నిమిషాలు బేక్ చేయాలి. ఇంకా ఈ ఓవెన్ లేకపోతే పాన్‌లో మీడియం మంటపై రెండు వైపులా కాల్చుకోవాలి. ఇంకా ఈ బిస్కెట్లు గోల్డ్ కలర్‌లోకి మారిన తర్వాత బయటకు తీసి దీనిని చల్లారనివ్వాలి. పూర్తిగా చల్లారిన తర్వాత ఒక డబ్బాలో నిల్వ చేసుకుంటే కనీసం 10 నుంచి 15 రోజుల వరకు ఫ్రెష్‌గా ఉంటాయి. ఇంకా కొంచెం కసూరి మెంతి, మిరియాల పొడి దీనిలో కలిపితే ఈ బిస్కెట్లకు మంచి రుచి, వాసన వస్తుంది. ఇంకా వీటిని సాయంత్రం టీతో తింటే చాలా టేస్టీగా ఉంటాయి. ఇలా చేసి పిల్లలకు పెడితే బయట జంక్ ఫుడ్ జోలికే వెళ్లరు.

## పిక్సెల్ ఫోన్లకు నేటి నుంచే

# ఆండ్రాయిడ్ 17.. ఏఐ ఫోన్లకంటే

గూగుల్ ఆండ్రాయిడ్ 17 (Android 17)ను విడుదల చేసింది. డివైజ్ సెక్యూరిటీ, ప్రొడక్టివిటీ, క్రియేటివ్ టూల్స్‌పై ప్రధానంగా ఫోకస్ చేసింది. ఈ వెర్షన్‌ను పిక్సెల్ ఫోన్లలో నేటి నుంచే అందుబాటులోకి తెచ్చింది. అదేవిధంగా పిక్సెల్ వాచ్‌ల కోసం వేర్ ఓఎస్ 7ను తీసుకొచ్చింది. పిక్సెల్ ఫోన్లకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చిన ఆండ్రాయిడ్ 17 శాంసంగ్, ఒప్పో, వివో, వన్‌ప్లస్ వంటి ఇతర స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఈ ఏడాది చివరికల్లా ఆండ్రాయిడ్ 17ను విడుదల చేయనున్నాయి.

**ఆండ్రాయిడ్ 17 ఫీచర్లు ఏంటంటే..**

**బబుల్స్ ఫర్ మల్టీ టాస్కింగ్:** ఒక యాప్ రన్ అవుతుండగానే మరో యాప్‌ను స్క్రీన్‌పై భాగంలో ఫ్లోటింగ్ విండో మాదిరి సెట్ చేసుకోవచ్చు. అంటే ఒకేసారి రెండు యాప్‌లు వాడొచ్చన్నమాట. ఫోల్డబుల్, ట్యాబ్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించింది.

**స్క్రీన్ రియాక్షన్స్:** థర్డ్ పార్టీ యాప్స్ అవసరం లేకుండానే సెల్ఫీ వీడియోతో పాటు స్క్రీన్ రికార్డింగ్ చేయొచ్చు.

**పోల్డబుల్ గేమింగ్ మోడ్:** ఫోల్డబుల్ ఫోన్ల కోసం ప్రత్యేకంగా ఈ ఫీచర్‌ను రూపొందించింది. 50:50 లేఅవుట్‌లో స్క్రీన్ పై భాగంలో గేమ్ రన్ అవుతుండగా కింది భాగంలో కంట్రోల్స్‌ను చూపిస్తుంది.

**సెక్యూరిటీ:** టెంపరరీ లొకేషన్ యాక్సెస్, సెలక్టివ్ కాంటాక్ట్ షేరింగ్‌ను కొత్తగా గూగుల్ తీసుకొచ్చింది. ఫోన్లు దొంగతనం జరిగిన సమయంలో డివైజ్ ప్రొటెక్షన్ ఫీచర్‌ను మరింత




మెరుగుపరిచింది. ఫింగర్ ప్రింట్ లేనిదే ఫోన్ లాక్ ఓపెన్ అవ్వదు.

వీటితో పాటు పిక్సెల్ ఫోన్లలోని జెమినై యాప్‌తో ఓమ్ని మోడల్ ఉపయోగించి ఫొటో, వీడియో రీమిక్స్, కస్టమ్స్ ఏఐ అవతార్‌ను క్రియేట్ చేయొచ్చు. ఇమేజ్‌లకు తగ్గ లిరిక్స్, ఒరిజినల్ మ్యూజిక్ ట్రాక్‌లను సృష్టించవచ్చు. మాన్యువల్ కాల్ స్క్రీనింగ్ తీసుకొచ్చింది. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను ఆన్సర్ చేయకముందే స్క్రీన్‌కాల్ బటన్ నొక్కొచ్చు. గూగుల్ అసిస్టెంట్ మీ బదులు అవతలి వ్యక్తి పేరు, కాల్ చేయడానికి గల కారణాన్ని అడిగి తెలుసుకుంటుంది. త్వరలో జెమినై ఇంటెలిజెన్స్ ఫీచర్‌ను యాడ్ చేస్తామని గూగుల్ తెలిపింది.

పిక్సెల్ ఫోన్లు ఇవే

గూగుల్ పిక్సెల్ 6, 6 Pro, 6a, పిక్సెల్ 7, 7 Pro, 7a, పిక్సల్ ట్యాబ్, పిక్సెల్ ఫోల్డ్, పిక్సెల్ 8, 8 Pro, 8a, పిక్సెల్ 9, 9 Pro, 9 Pro XL, 9 Proఫోల్డ్, 9a, పిక్సెల్ 10, 10 Pro, 10 Pro XL,10 Pro ఫోల్డ్, 10 a మోడళ్లకు అందుబాటులోకి వచ్చింది.

గూగుల్ పిక్సెల్ వాచ్ 2, 3, 5 మోడళ్ల కోసం ప్రత్యేకంగా వేర్ ఓఎస్ 7 వెర్షన్ గూగుల్ అందుబాటులోకి తెచ్చింది. మ్యాచ్ స్కోర్స్, డెలివరీలు వంటి లైవ్ అప్‌డేట్స్‌ను సులువుగా తెలుసుకోవచ్చు. హెడ్‌ఫోన్స్, స్పీకర్స్, స్మార్ట్ టీవీలను సులువుగా కంట్రోల్ చేయొచ్చు. అదేవిధంగా వేర్‌ఓఎస్ 6తో పోలిస్తే బ్యాటరీ లైఫ్‌ను 10 శాతం వరకు మెరుగుపరిచింది.

## ఒక్క రోజులో మస్క్ షేర్ల లాభం..

# అంబానీ మొత్తం సంపదకు రెట్టింపు..!

ప్రపంచ ట్రిలియనీర్ ఎలాన్ మస్క్ సంస్థ స్పేస్ ఎక్స్ షేర్ల ధరలు రాకెట్‌లా దూసుకెళ్తున్నాయి. పబ్లిక్ ఇష్యూలో షేరు ధర 135 డాలర్లు కాగా.. ఇప్పటికే అది 200 డాలర్లు దాటేసింది. దీంతో ఆయన సంపదను ఇతర కుబేరుల సంపదతో పోలిక తెస్తూ నెటిజన్లు లెక్కలేస్తున్నారు. ఆ గణాంకాలు షాక్‌కు గురిచేస్తున్నాయి.

పబ్లిక్ ఇష్యూ అనంతరం భారీగా పెరుగుతోన్న మస్క్ కంపెనీ షేర్లు.. ఒక ట్రేడింగ్ రోజులో 14.71 శాతం ర్యాలీ అయ్యాయి. దాంతో ఆయన సంపద ఏకంగా 164.8 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆ ఒక్కరోజు పెరుగుదలే భారతదేశ కుబేరుడు ముకేశ్ అంబానీ సంపద (వి89.7 ఎఆశ్రీశ్రీఅశీఅ) కంటే రెట్టింపు కావడం గమనార్హం ప్రస్తుతం మస్క్ నికర సంపద 1.3 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. టెస్లా, స్పేస్‌ఎక్స్‌లో ఆయనకున్న



వాటాలే ప్రధాన ఆదాయవనరుగా ఉన్నాయి.

**అమెజాన్‌ను అధిగమించిన స్పేస్‌ఎక్స్**

మరోవైపు.. మస్క్ షేర్లు పెరిగిన రోజే అంబానీకున్న స్టాక్స్ ధరలు పెరిగాయి. దాంతో ఆయన నికర ఆస్తుల విలువ 965 మిలియన్ డాలర్లు (1.09 శాతం) ఎగబాకింది. మామూలుగా అయితే ఈ లెక్కలు అద్భుతమే. కానీ మస్క్ ఒక్క రోజులో పొందిన దాంతో పోల్చుకుంటే మాత్రం పరిగణనలోకి తీసుకోలేనంత తక్కువ కావడం గమనార్హం. కొందరు నెటిజన్లు మరో పోలిక కూడా తెచ్చారు. అదేంటంటే.. భారతదేశ జీడీపీ విలువ 4.15 ట్రిలియన్ డాలర్లు. ఆయన వ్యక్తిగత సంపద భారత్ జీడీపీలో నాలుగో వంతుకు సమానం కావడం గమనార్హం.

శుక్రవారం నాస్‌డాక్‌లో స్పేస్‌ఎక్స్ షేరు 150 డాలర్ల వద్ద లిస్ట్ అయింది. పబ్లిక్ ఇష్యూ ధర(135 డాలర్లు)తో పోలిస్తే ఇది 11% అధికం. ఈ కంపెనీలో మస్క్‌కు 480 కోట్ల షేర్లు ఉన్నాయి. దాంతో మస్క్ వ్యక్తిగత సంపద ఒక ట్రిలియన్ డాలర్లు దాటేసింది.

**2140 వరకు ఖర్చు పెట్టినా..**


ఇప్పుడు మస్క్ సంపద ()లో పెరుగుదల టాక్ ఆఫ్ ది వరల్డ్‌గా ఉంది. ఆయనకున్న ఒక ట్రిలియన్ డాలర్లను ఒక మిలియన్ మిలియన్ డాలర్లుగా చూడొచ్చు. ప్రతి గంటకు ఒక మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టినా.. 2140 సంవత్సరం వరకు ఆ సంపద తరగదట. ఇంకా మిగిలే ఉంటుందని నెటిజన్లు లెక్కలేస్తున్నారు.

రిలయన్స్ జియో ఐపీఓ..

AGవీకు ముందే సెబికి

## ముసాయిదా

# పత్రాలు?




*రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన టెలికాం విభాగం జియో ఇన్ఫోకామ్ తొలి పబ్లిక్ ఇష్యూకు (Reliance Jio IPO) సిద్ధమవుతోంది. మార్కెట్ ప్రతికూలతల వల్ల ఆలస్యమైన ఈ ఐపీఓ.. త్వరలో పట్టాలెక్కనుంది. ఈ మేరకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ఈ వారమే ముసాయిదా పత్రాలు సమర్పించే అవకాశం ఉందని 'ఫైనాన్షియల్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. ఈనెల 19న నిర్వహించబోయే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏజీఎంకు ముందే డ్రాఫ్ట్ పేపర్లను సమర్పించే అవకాశం ఉందని తెలిపింది. ఈ ఐపీఓ ద్వారా సుమారు 4 బిలియన్ డాలర్లు (సుమారు రూ.36– 40 వేల కోట్లు) మేర మార్కెట్ నుంచి సమీకరించనుంది.*

గతేడాది నిర్వహించిన రిలయన్స్ ఏజీఎం సందర్భంగా జియో ఐపీఓ గురించి ముకేశ్ అంబానీ ప్రకటన చేశారు. 2026కు తొలి అర్ధభాగంలోనే జియో ఐపీఓ ఉంటుందని తెలిపారు. అయితే, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు విలువ 15 శాతం మేర క్షీణించడం, పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల రిలయన్స్ ప్రధాన ఆదాయ వనరు అయిన పెట్రోకెమికల్ వ్యాపారంపై ప్రభావం పడడంతో లాభంలో 13 శాతం క్షీణత నమోదైంది. మరోవైపు మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఐపీఓ మార్కెట్ మందగించింది. ఇప్పుడిప్పుడే పరిస్థితులు కుదుటపడుతున్న వేళ జియో సహా పలు కంపెనీలు ఐపీఓకు సన్నద్ధమవుతున్నాయి.

రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్షిక సాధారణ సమావేశం ఈ శుక్రవారం జరగనుంది. ఈ సమావేశంలో జియో ఐపీఓపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతోపాటు రిలయన్స్ రిటైల్ వ్యాపార విస్తరణ, దాని ఐపీఓ టైమ్‌లైన్‌కు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు రూ.6 చొప్పున ప్రకటించిన డివిడెండ్‌ను ఈ ఏజీఎంలో ఆమోదించనున్నారు. దీంతోపాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో పెట్టుబడులు, భవిష్యత్ ప్రణాళికలు; డేటా సెంటర్ల విస్తరణ ప్రణాళికల గురించి ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

స్టాక్ మార్కెట్ Stock Market

## నాలుగో రోజూ

# రాణించిన సూచీలు..

## IDBI షేర్లు 18% పైకి




***ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజూ రాణించాయి. మెటల్, పీఎస్‌యూ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ స్టాక్స్ సూచీలకు దన్నుగా నిలిచాయి. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఈ రాత్రికి నిర్ణయం ప్రకటించనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 347.14 పాయింట్ల లాభంతో 77,155.62 వద్ద ముగిసింది. నిఫ్టీ 96.55 పాయింట్ల లాభపడి 24,085.70 వద్ద స్థిరపడింది.***

సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, బీఈఎల్, ఎటర్నల్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 94.52గా ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

టాటా మోటార్స్ పాసింజర్ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఓ దశలో 10 శాతం మేర క్షీణించాయి. చివరికి 8.10 నష్టంతో రూ.361.70 వద్ద ముగిశాయి. టాటా గ్రూపునకు చెందిన లగ్జరీ కార్ల బ్రాండ్ అయిన జాగ్వార్ ల్యాండ్ రోవర్ భవిష్యత్ వృద్ధి అంచనాలు, మేనేజ్‌మెంట్ కామెంటరీ టాటా మోటార్స్ షేర్లపై ప్రభావం చూపాయి.ఐడీబీఐ బ్యాంక్ షేర్లు నేడు దూసుకెళ్లాయి. ఓ దశలో 18శాతం వరకు లాభపడ్డాయి. వ్యూహాత్మక వాటాల విక్రయానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికల్లా పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుందన్న వార్తల నేపథ్యంలో షేర్లు రాణించాయి. చివరికి 16 శాతం లాభంతో రూ.89.60 వద్ద ముగిసింది.



ప్రభాతనవ
SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 20-8-2026

## 20న ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియ



**ఆమనగల్లు, (సింగిడి):** ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల రాష్ట్ర, జాతీయ కమిటీల రద్దు నేపథ్యంలో ఆమనగల్లు మండలంలో నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియ చేపట్టనున్నారు. ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు షాద్నగర్ రోడ్డులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో ఈ సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పి, ఎంఎంఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కుల పెద్దలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు,మండల ఇంచార్జ్ తుడుం కిరణ్ ,సీనియర్ నాయకులు మల్లెపోగు మల్లేష్ ,మాజీ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం,పులి కంటి మైసయ్య,అల్లాజీ,జానయ్య,శ్రీరామ్, రమేష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు .

## రేవల్లిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**రేవల్లి, (సింగిడి):** : మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్స్ సంఘంఅధ్యక్షుడు టీ. గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు వేడుకల్లో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ.. సమాజంలో చోటుచేసుకునే విభిన్న సంఘటనలను, ప్రజల మధుర జ్ఞాపకాలను కెమెరాల్లో బంధించి భవిష్యత్ తరాలకుఅందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సాంకేతికత ఎంతగాఅభివృద్ధి చెందినప్పటికీ ఒక ఫోటో చెప్పే భావోద్వేగం వేల మాటలతో సమానమని పేర్కొన్నారు.వేడుకల్లో భాగంగా పూలమాలలతో అలంకరించిన చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి వేడుకలనుప్రారంభించి, ఫోటోగ్రఫీ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లసంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్, కుమార్, జానీ, సుధాకర్, భాస్కర్, నాగరాజు, రంజిత్తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఫోటోగ్రాఫర్లు, ప్రముఖులు, మిత్రులు పాల్గొని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మైనంపల్లి సమక్షంలో... కాంగ్రెస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్,



**మల్కాజిగిరి (సింగిడి):** : మల్కాజిగిరి కి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఏ కే మురుగేష్, టిఎన్ కృష్ణ గౌడ్, జెగ్ మహేష్ గౌడ్, ఎల్లేష్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు సుమారు 30 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి మైనంపల్లి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమం తరావు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన మల్కాజిగిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సభ లో ఉద్యమకారులతో పాటు పలువురు జాయిన్ అవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండా నిరంజన్, యోగేందర్ ఆకుల శ్రీనివాస్ గౌడ్ మల్లికార్జున్ నగర్ దేవి, ఈశ్వర్, బాలరాజు, సూరి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరాంనగర్‌లో బోనాల ఉత్సవాలు

**పలహారాం బండి ఊరేగింపు వేడుకలు.**
**ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు**



**ఎల్బీ నగర్, (సింగిడి):** : గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీ కోదండరాంనగర్ కాలనీలో బోనాల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి పలహారం బండి వేడుకలను మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలు 33వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పలహారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాలు, భక్తుల జైజై నినాదాలతో కాలనీ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను తిలకించారు. కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాల్లో భాగంగా పలహారం బండి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మకూరులో రూ.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి

**అమరచింత, (సింగిడి):** ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి 15 కోట్లు మంజూరు చేయగా బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో రూ ,7 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులను బుధవారం మునిసిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ రహమతుల్లా, మండల అధ్యక్షులు నాగేశ్వర్, పట్టణ అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా డాక్టర్ వాకిటి శ్రీహరి ఆత్మకూరు అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు కేటాయించారని ఎందుకు పట్టణ ప్రజల నుండి ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆత్మకూరు అభివృద్ధి చేసేందుకు మంత్రి కృత నిశ్చయంతో పని చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలో అవసరాన్ని బట్టి అన్ని ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఏడు కోట్ల వ్యయంతో అన్ని వార్డుల్లో సిసి రోడ్లు నూతన డ్రైనేజీ నిర్మాణాలను చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ నరేష్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోట్ల తిరుపతి, తులసి సద్దల వెంకట



రాములు, దండు శ్రీనివాసులు, కో ఆప్షన సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# చెదరని దృశ్యం..

**ఫొటోగ్రాఫర్ చేతి నైపుణ్యం**
**నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యం**
**ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము**

**ఆమనగల్లు, (సింగిడి):** చరిత్ర మొదలు నేటి వరకూ ప్రపంచంలో జరిగే ప్రతీ సంఘటన ఫొటోగ్రాఫర్ చేతి నైపుణ్యం వల్లే నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కన్పిస్తున్నాయని ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం పేర్కొన్నారు. ఆమనగల్లు ఫోటో గ్రాఫర్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఫోటోగ్రఫీ పీతామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కటింగ్ చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడిన వారిని ప్రభుత్వము ఆదుకోవాలని కోరారు. ఫొటోతో జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని,ఛాయా చిత్రాలు తరతరాలకు చెరగని సాక్ష్యాలుగా నిలిచి పోతాయన్నారు. మాటల్లో చెప్పలేని ఎన్నో భావాలను ఛాయాచిత్రాల ద్వారా తెలియజేస్తుందన్నారు. ప్రజా సమస్యల పైన ప్రజలను ఆలోచింపజేసే ఫొటోలు ఫొటోగ్రాఫర్లు తీయాలని కోరారు. ఒక ఛాయాచిత్రం వందల పదాలకు సమానమని, అపురూపమైన దృశ్యానికి నిదర్శనం ఛాయాచిత్రమన్నారు. ఫోటోగ్రఫి వృత్తిని నమ్ముకున్న నాడే జీవితంలో మనుగడ సాధించగలమన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటో గ్రాఫర్ యంఎ పాషా,ప్రధాన కార్యదర్శి జావీద్ కోశాధికారి ఎం వెంకటేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుద్దు శ్రీశైలం యాదవ్, అలీమ్, వెంకటేష్,బిక్కు,రఫీ, నాజర్, గణేష్ జబ్బార్ కాలె శివ,ఎం మహేష్, పి శేఖర్, కలీం,శ్రీకాంత్, ఫరిద్, తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాలలో....**

.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కడ్తాల్ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జెండా ఎగరవేసి, కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే చిత్రపటానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో భాగంగా సభ్యులు పర్యావరణ పరిరక్షణ సందేశంతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఫోటోగ్రాఫర్లు శ్రీశైలం, భీష్మాచారి, రబ్బాని, నదీమ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం

### రైతు పొలాల్లో పంటల సాగును పరిశీలించిన ఏసిపి సురేంద్రమోహన్

**బిజినపల్లి (సింగిడి):** : ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు సంప్రదాయ పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో అధిక దిగుబడి, ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని అధికారులు సూచించారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల ప్రత్యేకాధికారి ఏపీసీ సురేంద్ర మోహన్ గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ప్రత్యేక తీవ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ కేశవ్ పటేల్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం బిజినేపల్లి మండల పరిధిలోని పలు రైతుల పొలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న మినుములు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ఏపీసీ సురేంద్ర మోహన్, కలెక్టర్ కేశవ్ పటేల్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రత్యామ్నాయ పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలు, రైతులకు లభిస్తున్న



ఆదాయం, మార్కెటింగ్ సౌకర్యాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ నీటి వినియోగంతో మెరుగైన ఆదాయం పొందే పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని పంటల వైవిధ్యీకరణకు రైతులు ముందుకు



రావాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, సహాయ వ్యవసాయ సంచాలకులు పూర్ణచంద్రారెడ్డి, బిజినేపల్లి వ్యవసాయ అధికారి కమల్, మహదేవన్‌పేట్ మాజీ ఉప సర్పంచ్ బాలపీరు, వ్యవసాయ విస్తరణ అధికారులు మధు, కళ్యాణి, ప్రదీప్, ఫిరోజ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పొట్టోళ్ళ వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో సంఘటన స్థలం పరిశీలన

**పటాన్చెరు, (సింగిడి):** :పటాన్‌చెరు నియోజకవర్గం, లగ్దారం గ్రామంలోని సర్వే నంబర్ 498లో ఉన్న 22.31 గుంటల భూమిని ప్రభుత్వం అక్రమంగా ఎస్టీపీ ప్లాంట్ నిర్మించడానికి కేటాయించడాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ తీవ్రస్థాయిలో ఖండిస్తుంది. పెద్ద గీత మాదిగ పొట్టోళ్ళ వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ.... గత 70 సంవత్సరాలుగా ఈ భూమిని నమ్ముకుని, దానిపైనే ఆధారపడి దళిత కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. తరతరాలుగా వారి సాగులో ఉన్న భూమిని, వారి ముందస్తు సమాచారం లేదా అనుమతి లేకుండా ఉన్నపళంగా ఎస్ టి పి ప్లాంట్‌కు కేటాయించడం దళితుల హక్కులను కాలరాయడమే అని పేర్కొన్నారు. లగ్దారం గ్రామంలో సర్వే నం 498లోని దళితుల భూమిని



ఎస్ టి పి ప్లాంట్‌కు కేటాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలిదశాబ్దాలుగా సాగులో ఉన్న దళిత రైతులకే ఆ భూమిపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలి

దళితుల నోటికాడి కూడును లాక్కునేలా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెంటనే స్వస్తి చెప్పాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే లగ్దారం గ్రామ దళితులకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు మరియు ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం కార్యక్రమం లో నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి బండ రాజు మాదిగ ఎంఎస్పి జిల్లా నాయకులు పల్లవి మాదిగ ఎంఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చోటకూరు మండల్ ఇంచార్జి నాయకులు మరియు భాధితులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పనులు చేపట్టిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి (సింగిడి):** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలోని పలు కాలనీలలో నెలకొన్న అండర్ డ్రైనేజీ సమస్యలకు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి చొరవతో పరిష్కారం లభించింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోవడం, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాలనీ ప్రజలతో సమస్యను గుర్తించిన సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టారు. కాలనీల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచే పనులను చేపట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ మార్గాల్లో ఏర్పడిన అడ్డంకులను తొలగిస్తూ, మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు



తీసుకున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్యానికి, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. అండర్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై కాలనీవాసులు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా గ్రామంలోని



మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యలే ప్రాధాన్యంగా.. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ సునీత ప్రభాకర్ నీ గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలి

**మాజీమంత్రి హరీశ్ రావు**
**అమీన్‌పూర్‌లో రుద్ర విల్లాస్ టీ పాయింట్ ప్రారంభం**

**అమీన్‌పూర్, (సింగిడి):** అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర విల్లాస్ టీ పాయింట్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కస్టమర్లకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సర్వీస్‌ను అందించి, వారి అభిమానాన్ని పొందుతూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు



ఆకాంక్షించారు. అనంతరం హోటల్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీష్ రావును ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,



పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, హోటల్ నిర్వాహకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో పోచమ్మ తల్లి ప్రతిష్ఠాపన మహోత్సవం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**పటాన్చెరు, (సింగిడి):** పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఎర్ర పోచమ్మ తల్లుల విగ్రహ



ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, అభివృద్ధి, సుఖసంతోషాలు, సమృద్ధి, శాంతి సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఆపడం కక్ష సాధింపు చర్యే

**ఇంటూరి అంకిరెడ్డి**



**ఎల్బీ నగర్, (సింగిడి):** పేద ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను కొనసాగిం చకుండా నిలిపివేయడం సరైన నిర్ణయం కాదని సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకిరెడ్డి అన్నారు. సరూర్‌నగర్ తహసీల్దార్ కు ఇంటూరి అంకిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హులైన లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని కోరారు. పేద ప్రజల ప్రయోజనా లను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని, కక్ష సాధింపు రాజకీయాలను పక్కనపెట్టి సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలే సుధామ, పందుల రాజు, కొండల్ రెడ్డి, రిషి, మహమ్మద్ సలీం, కట్ట ప్రవీణ్, రాకేష్, శ్రీనివాస్, ప్రత్యూష్, శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు భాగ్య, లక్ష్మి, మధులత, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనం

**వైఫల్యాలు బయటపడతాయనే భయం**
**ప్రజాస్వామ్య బద్ధంగా**
**నిరసన తెలిపే హక్కు లేదా..?**
**అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి.**



**అమీన్ పూర్, (సింగిడి):** అమీన్ పూర్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత తన్నీరు హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని అమీన్ పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రిని సందర్శించి అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను, మౌలిక వసతుల లేమిని ప్రజలకు వివరించడానికి వెళ్తున్న ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిరోధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని, అయితే కాంగ్రెస్ పాలనలో అప్రకటిత ఎమర్జెన్సీ వాతావరణం నెలకొందని, పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆస్పత్రుల్లో వైద్య సేవల డొల్లతనం, ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి సీనియర్ నేతలను కోకాపేట్‌లోని నివాసాల వద్ద భారీగా పోలీసులను మోహరించి నిర్బంధించారని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడే బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టులతో అడ్డుకోలేరని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తుమ్మల స్పష్టం చేశారు.

## ఫారెస్ట్ భూమిని ఆక్రమించేందుకు ఉపయోగించిన జెసిబి సీజ్



**వికారాబాద్, (సింగిడి):** జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండంల పరిధిలోని బార్వాద్ రిజర్వ్ ఫారెస్ట్ 52 సర్వే నెంబర్లో వెల్చల్ గ్రామానికి చెందిన పులుగు నర్సింలు జెసిబి సహాయంతో ఫారెస్ట్ పరిధి భూమిని అక్రమించేందుకు ప్రయత్నించగా సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి ఇనాయత్, అలీ, బీట్ ఆఫీసర్ భీమ్లా నాయక్,లు జెసిబిని సీజ్ చేసి జిల్లా అటవీశాఖ కార్యాలయాలకు తరలించారు. జిల్లా అటవీ శాఖ అధికారి, విశాల్, మాట్లాడుతూ జిల్లాలో ఎవరైనా సరే ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హె చ్చరించారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రజలకు ప్రమాదాలు

**మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్**



**మల్కాజిగిరి, (సింగిడి):** అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్ విమర్శించారు. ఆనంద్ బాగ్ సినీ పోలీస్ వద్ద రోడ్డుపై ఉన్నటువంటి కొంత వద్దా ఒక వాహన దారుడు కింద పడి గాయాలు పాలు కావడంతో, వెంటనే అక్కడికి చేరుకున్న శ్రవణ్ సంబంధిత కార్పొరేషన్ సంబందించిన సిబ్బందిని అక్కడికి పిలిపించి మరమ్మత్తులు చేయాలని సూచించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం ఈ విధంగా ఉండటానికి కారణం కమీషనర్ యొక్క నిర్లక్ష్యమని, కమిషనర్ అయితే పనులను చేయాలని లేదా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 20-8-2026

## విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ



**చేవెళ్ళ (సింగిడి):** చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండలం, ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో గ్రామానికి చెందిన కొందరు ప్రభుత్వ బడిలో చదువుకునే విద్యార్థులకు నోటు పుస్తకాలు,పలకలు, పెన్సిల్లు,తదితర విద్యాసామాగ్రిని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ బడిలో చదువుకునే విద్యార్థులకు తోడుగానిలచి వారి విద్యాభివృద్ధికి కృషి చేయడం ప్రశంసనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టి ప్రభుత్వ బడులను ఆదుకోవాలని కోరడం జరిగింది. మన్మర్రి ప్రాథమిక పాఠశాలలో ఒకప్పుడు 40 లోపు ఉన్న విద్యార్థుల సంఖ్యను ఈ సంవత్సరం 60 కి పైగా పెంచడం జరిగిందని, విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడంలో ఏమాత్రం రాజీ పడబోమని, భవిష్యత్తులో పాఠశాలకు ఇంకా మంచి గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేస్తామని తెలపడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామస్తులకు, గ్రామ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్పల్లి అశోక్,గ్రామ ఉప సర్పంచ్ బేగరి శంకరయ్య,మాజీ సర్పంచ్ సత్యనారాయణ,వార్డు సభ్యులు కవిత వెంకటేష్,గ్రామస్తులు నిరంజన్,శంకరయ్య, పాఠశాల సిబ్బంది శ్రీలత,వెంకటేశ్వరి, అనురాధ,చంద్రకళ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పోచమ్మ అమ్మవారికి బోనాలు



**వెల్దుర్తి, (సింగిడి):** మాసాయిపేట మండలం కేంద్రంలో మాసాయిపేటలో పోచమ్మ అమ్మవారికి బోనాలు తీయడం పండగ జరుపుకుంటున్నా మని ఎస్సీ మాదిగలు పోచమ్మకు నేడు బోనాలు తీస్తున్నామని అన్నారు అనంతరం మాసాయిపేట మండలం పెద్దలు పార్టీలు పక్కనపెట్టి మాదిగలు బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారి పోచమ్మ దగ్గరికి వచ్చి ఆశీర్వాదాలు తీసుకొని మమ్మల్ని ఆదరించాలని మాసాయిపేట మాదిగలు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ఎర్ర పోచయ్య, ఎర్ర స్వామి, బొడ్డు బాబు, ముక్క యాదగిరి, ఎర్ర నరసింహులు, ఎర్ర నారాయణ, గుడ్డి కృష్ణ, ఏర్పుల యాదగిరి మాదిగలు అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## కులం పేరుతో దూషించారంటూ నిరసన



**రేవల్లి, (సింగిడి):** ఏదుల మండలం చీర్కపల్లి గ్రామానికిచెందిన పానుగంటి నితీష్‌ను కులం పేరుతో దూషించారనే ఆరోపణలపై చర్యలుతీసుకో వాలని ఎమ్మార్పీఎస్ మాదిగ ఐక్యవేదిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసనచేపట్టారు. అదే గ్రామానికి చెందిన జమ్మి మల్లేష్ వాట్సాప్ గ్రూపులో పంపినవాయిస్ మెసేజ్‌లో నితీష్‌ను ఉద్దేశించి కులం పేరుతో దూషించి నట్లు వారుఆరోపించారు. ఘటనపై డీఎస్పీని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనేఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. బాధితుడు నితీష్‌కు అండగా ఉంటామని నాయకులు తెలిపారు.

## ఘనంగా శ్రీ జమ్ములమ్మ దేవాలయ ముఖద్వారానికి పూజలు



**శ్రీరంగాపూర్, (సింగిడి):** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ జమ్ములమ్మ దేవాలయ ముఖ ద్వారం, దర్వాజా పూజా కార్యక్రమాలను బుధవారం భక్తిశ్ర ద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ ఆశీర్వాదాలు అందించిన గ్రామ పెద్దలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మాజీ ఎంపీపీ గాయత్రి పృథ్వీరాజ్, గ్రామ సర్పంచ్ మద్దిరేటి, వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ శివసాగర్, గుంటి వెంకటేష్ సాగర్, బందెల బాల య్య, పసుల కురుమన్న, ఎండీ సిరాజ్, సీహెచ్ ఆంజనే యులు, మిత్రబృందం, గ్రామ పెద్దలు, ప్రజలు, మేస్త్రీ సంఘం నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వాకింగ్ ట్రాక్‌కు శుభ్రత పనులు..



**హుస్నాబాద్ (సింగిడి):** హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు కట్టపై ఉన్న వాకింగ్ ట్రాక్ పిచ్చి మొక్క లతో నిండిపోవ డంతో 16వ వార్డు కౌన్సిలర్ వైద్యం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం శుభ్రత పనులు చేప ట్టారు. మున్సిపాలిటీ కార్మికులతో కలిసి వాకింగ్ ట్రాక్‌పై పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజూ ఉదయాన్నే వాకింగ్ చేసేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాకింగ్ ట్రాక్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు కౌన్సిలర్ కిరణ్ కుమార్ తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాకింగ్ ట్రాక్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కష్టాన్ని తక్కువ చేసి మాట్లాడటం ఎమ్మెల్యే స్థాయికి తగదు

**శ్రీరంగాపూర్, (సింగిడి):** కాంగ్రెస్ పార్టీ కోసం పదేళ్లుగా కష్టపడిన కార్యకర్తల శ్రమను తక్కువ చేసి మాట్లా డటం ఎమ్మెల్యే స్థాయికి తగదని శ్రీరంగాపూర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు పసుల రాముడు యాదవ్ అన్నారు. శ్రీరం గాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్స రాలు అవుతున్నప్పటికీ ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇప్పటివరకు గ్రామాలు, మండలాల్లో పార్టీ కార్యకర్తలను కలిసిన దాఖలాలు లేవని ఆరోపించారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పదవుల్లో తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్నారు. ఎమ్మెల్యే వెంట వచ్చిన వారే కాంగ్రెస్ కార్యకర్తలుగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఎన్నికలకు కొద్దికాలం ముందు పార్టీలో చేరిన ఎమ్మెల్యేకు బీఫామ్ వచ్చిన రోజు వం-కు కూడా అనేక గ్రామాల్లో ప్రజలకు ఆయన పరిచయం లేదని రాముడు యాదవ్ అన్నారు. అయినప్పటికీ వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిందంటే అది పదేళ్లుగా పార్టీ కోసం కార్యకర్తలు చేసిన కృషి, త్యాగం, శ్రమ ఫలితమేనని పేర్కొన్నారు. డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్



పార్టీకి, కార్యకర్తలకు అండగా నిలిచారని అన్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం కూడా అప్పటి ప్రభుత్వం నుంచి ఎన్ని ఇబ్బందులు, ప్రలోభాలు ఎదురైనా పార్టీ సిద్ధాం తాలకు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం నాలుగుసార్లు ఇంటింటికీ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాదులు వేశారని తెలి పారు. అలాంటి సీనియర్ నాయకుడిపై బీఆర్ఎస్‌కు అమ్ము డుపోయారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కార్యక ర్తలకు పదవుల విషయంలో ఎంత న్యాయం జరిగిందో ఎమ్మెల్యే ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలు, ఇతర కమిటీల్లో మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ఎంతమందికి అవకాశం కల్పిం చారో సమీక్షించుకోవాలని అన్నారు. ఇటీవల గోపాల్‌పేటలో జరిగిన ఘటనను కూడా పార్టీ నాయకత్వం ఆలోచించాలని కోరారు. పార్టీ అంతర్గత విషయాలను వీడియోల రూపంలో బయటకు తీసుకువచ్చి పార్టీని బలహీనపరిచే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కట్టుబడి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోటరీ రాజకీయాలకు దూరంగా ప్రజల్లోకి రావాలి ఎమ్మెల్యే తన చుట్టూ ఉన్న కోటరీ, షాడో ఎమ్మెల్యేల ప్రభావం నుంచి బయటకు వచ్చి ప్రజల్లోకి రావాలని రాముడు యాదవ్ సూచించారు. ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ అంతర్గత నిర్మాణంపై దృష్టి సారించాలని కోరారు. పదేళ్లుగా పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా నిలిచి, అందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలను గౌరవించి వారి కష్టాన్ని గుర్తించాలని పసుల రాముడు యాదవ్ కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. పురుషోత్తం యాదవ్, సొప్పరి రమేష్, కురుమూర్తి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సహకారంతో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారినికి కృషి

### కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్

**మల్కాజిగిరి, (సింగిడి):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మౌలాలి డివిజన్‌లోని హనుమాన్ నగర్ సెకండ్ బస్ స్టాప్ వద్ద బాక్స్ డ్రైనేజ్ పనులు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ ఫండ్ కింద రోడ్డు పనుల కోసం రూ. 60 లక్షలను సాంక్షన్ చేయించడంతో, రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించెందుకు కృషి చేస్తున్నామని, సహాయ సహకారాలు అందిస్తున్న మైనంపల్లి హనుమంతరావు కి స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. మౌలాలి 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ప్రేమ్ జగదీష్ నాని భరత్ హరీష్ భాను వెస్ట్ హనుమాన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నరసింహ ముదిరాజ్ వైస్ ప్రెసిడెంట్ రాజు జనరల్ సెక్రెటరీ జగదీష్ పటేల్ నర్సింగ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు జరిగింది



## కర్ణాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**తొగుట, (సింగిడి):** మండలంలోని లింగంపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్గూరి కర్ణాకర్ కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆత్మీయంగా పరామర్శించారు. ఇటీవల కర్ణాకర్ తండ్రి రాజయ్య మృతి చెందడంతో లింగంపేటలోని ఆయన నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే, రాజయ్య మరణం పట్ల నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్న కర్ణాకర్‌ను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కష్టసుఖాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఉంటామని, ఎలాంటి సమయంలోనైనా తోడుగా నిలుస్తామని ఆయన తెలిపారు. పరామర్శించిన వారిలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్ బక్క కనకయ్య, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, సుతారి రమేష్, కుర్మ యాదగిరి, మంగ నర్సింలు, జకీర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు షేక్ అబిద్ హుస్సేన్, సంకుర్తి నర్సాగౌడ్, మంగ



యాదగిరి యూత్ అధ్యక్షులు సాన ప్రకాష్ దాసరి గణేష్ రంగనామైన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక: నీలం మధు ముదిరాజ్

### పటాన్‌చెరులో ఘనంగా 'సంఘటన్ సృజన్ అభియాన్' బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పిలుపు






**రామచంద్రపురం, (సింగిడి):** కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్‌ను మరింత పటిష్టం చేసి ప్రజలకు చేరువ చేయడమే 'సంఘటన్ సృజన్ అభియాన్' ప్రధాన లక్ష్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం పరిధిలోని అశోక్ నగర్‌లోని సితార హోటల్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఈ భేటీకి ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపక్ రాథోర్, పీసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ బాబు హాజరై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పదాధికారుల నుంచి ప్రత్యేకంగా అభిప్రాయాలను సేకరించారు. నీలం మధు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రతి నాయకుడికి బాధ్యత, అన్ని స్థాయిల్లో సరైన సమన్వయం ఉన్నప్పుడే పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. రాబోయే రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిది ద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నేరెళ్ల శారదతో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇద్దరూ గ్రామపంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్

### ఎత్తం సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు షోకాజు నోటీసులు

**కోడేరు (సింగిడి):** కోడేరు మండల పరిధిలోని ఎత్తం గ్రామపంచాయతీ నిధులు వినియోగంలో అవకత వకలు జరిగాయని ఆరోపణలు రావడంతో నిధులను అవకతవకలు చేసిన పంచాయతీ కార్యదర్శులను బుధవారము నాడు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సస్పెండ్ చేశారు వీరితో పాటు ఎత్తం గ్రామ సర్పంచ్ లక్ష్మి ఉపసర్పంచ్ ధర్మరాజులకు షోకాజు నోటీసులు జారీ చేశారు ప్రస్తుతము ఎత్తం గ్రామపంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రమేష్ తో పాటు గతంలో ఎత్తం గ్రామపంచాయతీ కార్యదర్శిగా పని చేసి ప్రస్తుతము ఎర్రన్న భావితాండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నరసింహ నుకూడా సస్పెండ్ చేశారు ఎత్తం గ్రామపంచాయతీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి మంజూరైన గ్రామపంచాయతీ నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ కార్యదర్శులు వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు నిధుల వినియో గం అభివృద్ధి పనులు బిల్లులు చెల్లింపులు, తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకున్నారని జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు తెలిపారు గ్రామపంచాయతీలకు ప్రభుత్వము మంజూరు చేసిన నిధులను గ్రామ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన కోసం నిబంధనల ప్రకారం వినియోగించాల్సి ఉంటుందని నిధుల వినియోగంలో పారదర్శకత జవాబుదారితనం తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు పాటించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు గ్రామపంచాయతీ నిధులు బిల్లులు, చెల్లింపులు, అభివృద్ధి పనులు వినియోగంపై నివేదికలకు ఆధారంగా చర్యలు కొనసాగుతున్నాయన్నారు నిబంధన వినియోగంలో నిబంధనల ను ఉల్లంఘించిన వారిపై బాధ్యులైన వారిపై నిర్ధారణ జరిగితే మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు వెల్లడించారు.

## 22న జిల్లాస్థాయి యోగాసన పోటీలు



**వెల్దుర్తి, (సింగిడి):** ఈనెల 22వ తేదీ నాడు చేగుంట మండలం కేంద్రంలో నా చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లాస్థాయి యోగాసనా పోటీలు ఉంటాయని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కరణం గణేష్ రవి కుమార్ ప్రధాన కార్యదర్శి మేడభుజగేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు 10 నుండి 14 సంవత్సరాల వరకు సబ్ జూనియర్, 14 నుండి 18 సంవత్సరాల వరకు జూనియర్, 18 నుండి 28 సంవత్సరాల వరకు సీనియర్ బాలబాలికలకు , 28 నుండి 35 సంవత్సరాల వరకు, 35 నుండి 45 సంవత్సరాల వరకు, 45 నుండి 55 సంవత్సరాల వరకు మహిళలకు పురుషులకు పోటీలు ఉంటాయని వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని అండర్ 14 బాలబాలికలు 1-1 2012 నుండి 31- 12- 2017 మధ్యలో జన్మించిన వారై ఉండాలనీ ,అండర్ 18 జూనియర్ విభాగం బాలబాలికలు 1-1- 2008 నుండి 31- 12-2011 మధ్య జన్మించిన వారై ఉండాలనీ. సీనియర్ 18 నుండి 28 ఏజ్ గ్రూప్ విభాగంలో 1-1-1998 నుండి 21- 12-2007 మధ్యలో జన్మించిన వారై ఉండాలని, సీనియర్ ఏ విభాగానికి చెందిన మహిళలు పురుషులు 01-01-1991 నుండి 31-12- 1997 మధ్యలో జన్మించిన వారై ఉండాలనీ, సీనియర్ బి 35నుండి 45 సంవత్సరాల విభాగానికి చెందినవారు 01-01-1981 నుండి 31-12-1990 మధ్యలో జన్మించిన వారై ఉండాలనీ ,సీనియర్ సి 45 టు 55 విభాగానికి చెందినవారు 01o01-1971 నుండి 31-12-1980 మధ్యన జన్మించిన వారై ఉండాలనీ ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు క్రీడాకారిణిలు ఉదయం 8 గంటల వరకు చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హాజరు కావాలనీ వారు తమ వెంట బోనఫైడ్, ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్ తోపాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావలనని పోటీల్లో పాల్గొనే వారికి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజన సౌకర్యం కలదని వారు తెలిపారు.

## సామాజిక సమస్యల పరిష్కారానికి... కాలనీవాసుల సహకారం ఎంతో అవసరం

### జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణి




**జవహర్ నగర్, (సింగిడి):** కాలనీలో శాంతి భద్రతల పరిరక్షణ సామాజిక సమస్యల పరిష్కారానికి కాలనీవాసుల సహకారం ఎంతో అవసరమని జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ ప్రగతి నగర్ వాసులు తమ కాలనీ సామాజిక సమస్య శాంతి భద్రతల సమస్య గూర్చి మునగాల నరసింహ ఆధ్వర్యంలో బుధవారం జవహర్ నగర్ ఏసీపీ చక్రపాణిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మునగాల నరసింహ మాట్లాడుతూ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాల్లో సామాజిక సమస్యలైన డ్రగ్స్, గంజాయి, తదితర సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ముఖ్యంగా యువత ఈ మహమ్మారికి బలవుతున్నారని రాత్రి సమయాలలో మహిళలు విద్యార్థులు బయటికి రావడానికి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిందితుల వల్ల భయ భ్రాంతులకు గురవుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెట్రోలింగ్ వాహనా లను ఏర్పాటు చేయాలని ఈ మేరకు ఏసీపీకి విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఏసిపి చక్రపాణి మాట్లాడుతూ శాంతిభద్రతల సామాజిక రుగ్మతల పరిరక్షణలో కాలనీవాసుల సహకారం ఎంతో అవసరం అన్నారు. అనంతరం ప్రగతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తగరం శ్రీనివాసులు కాలనీవాసులు ఏసీపీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణం ఆపాలి: గూడెం రమేష్



**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ల మండలం కుమ్మెరలో అసైన్డ్ భూమిలో అనుమతులు లేకుండా మసీదు నిర్మాణానికి పునాదులు వేస్తున్నారని బజరంగ్‌దళ్ విభాగ్ కన్వీనర్ గూడెం రమేష్ ఆరోపించారు. బుధవారం నిర్మాణాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎలాంటి అనుమతులు లేవని గ్రామ కార్యదర్శి కరుణాకర్ తెలిపినా పనులు కొనసాగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ ధర్మప్రచార్ రాఘవేంద్రచారి, బజరంగ్ దళ్ కార్యకర్తలు మహేంద్ర, వడ్ల అక్షయ్, మాజీ సర్పంచ్ భానుతేజ, చెన్నోల శ్రీనివాస్, కావలి లక్ష్మీనారాయణ, కావలి కుమార్, బోనగిరి దర్శన్, చంద్రశేఖర్‌రెడ్డి, చాకలి శ్రీకాంత్, కావలి వెంకటేశం, బోధే విష్ణువర్ధన్‌రెడ్డి, బాధే శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు..



# పదవీ విరమణ ప్రయోజనాల కోసం భర్త హత్య.. భార్య అరెస్ట్

**హుస్నాబాద్ (సింగిడి):** హుస్నాబాద్లో ఈ నెల 16న జరిగిన కోటి వెంకటేశ్వర్లు హత్య కేసులో నిందితురాలు కోటి రాజమణిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. సుమారు 35 ఏళ్ల క్రితం కోటి వెంకటేశ్వర్లుతో తనకు వివాహం జరిగిందని, తమకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని విచారణలో ఆమె తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. సుమారు 15 ఏళ్ల క్రితం వెంకటేశ్వర్లు తనను, పిల్లలను దూరంగా ఉంచి మరో మహిళను వివాహం చేసుకుని ఆమెతో కలిసి నివసిస్తున్నాడని తెలిపింది. తన భర్త పదవీ విరమణ సందర్భంగా లభించే ప్రయోజనాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను రెండో భార్యకు అందించాలని నిర్ణయించుకున్నాడని, తనను మరియు తన పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్నాడనే ఆవేదనతో అతడిపై కోపం పెంచుకున్నట్లు వెల్లడించింది. ఈ క్రమంలోనే వెంకటేశ్వర్లును హత్య చేసినట్లు రాజమణి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలు చూపించిన మేరకు హత్యకు ఉపయోగించిన రోలు, రోకలి బండను గుర్తించి పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితురాలు కోటి రాజమణిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను హుస్నాబాద్ సీఐ శ్రీధర్ వెల్లడించగా, ఎస్సై లక్ష్మారెడ్డి నిందితురాలు కోటి రాజమణిని మీడియా ముందు ప్రవేశపెట్టారు.

## మల్లంపేట్ పోచమ్మ గుడి ఆవరణలో డిజిటల్ క్రైమ్ నేరాలపై అవగాహన

### అవగాహన కార్యక్రమానికి హాజరైన అడిషనల్ డీసీపీ పురుషోత్తం.

**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం దుండిగల్ మున్సిపల్ మల్లంపేట పోచమ్మ ఆలయ ఆవరణలో బుధవారం సైబరాబాద్ దుండిగల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ పురుషో త్తం ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా అడిషన ల్ డిఐ పురుషోత్తం మాట్లాడుతూ డిజిటల్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాధితులు ఎవరైనా ఉంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సిఐ బాల్ రెడ్డి, దుండిగల్ క్రైమ్ డి ఐ రమేష్, మల్లంపేట్ గ్రామం నుండి మల్లంపేట్ మాజీ కౌన్సిలర్, మాజీ



సర్పంచ్ అర్కల అనంతస్వామి ముదిరాజ్,మాజీ ఉపసర్పంచ్ అమర్నాథ్, మాజీ వార్డుమెంబర్ జి. నర్సింహ, బి ఆర్ ఎస్ పార్టీ 24వ వార్డు అధ్యక్షులు జి. రమేష్, 25వ వార్డు అధ్యక్షులు యు



. లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా కోటేష్, మంగలి కృష్ణ, తలారి కృష్ణ, జి. మల్లేష్, మేస్త్రీ ఆంజనేయులు, మేస్త్రి రాజు, వాసవి శ్రీనివాస్ విజయవంతం చేశారు.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
(సింగిడి): గురువారం
20-8-2026

## యోగా ఆరోగ్యకరమైన జీవన విధానానికి పునాది. అదనపు కలెక్టర్ ఎన్.వి.గిరి.



**కామారెడ్డి (సింగిడి):** యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వి. గిరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి ఖేలో ఇండియా కేంద్రంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమనీ,ఇది శరీరం,మనస్సు,ఆత్మల మధ్య సమతుల్యతను నెలకొల్పుతుందని తెలిపారు. నేటి వేగవంతమైన జీవన విధానంలో ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు,యువత, క్రీడాకారులు,ఆయుష్ శాఖ సిబ్బందితో కలిసి యోగాసనాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు,యువత,క్రీడాకారులు,ఆయుష్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. డా. వెంకటేశ్వర్లు (ఆయుష్ నోడల్ అధికారి,అదనపు డీఎంహెచ్ఓ),జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాజా గౌడ్,జిల్లా యువజన సేవల సిబ్బంది,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. జిల్లా ప్రజలు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ ఎన్. వి. గిరి కోరారు.

### సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని నాగేశ్వరరావుకు నివాళి



కోదాడ, (సింగిడి) అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని జొన్నలగడ్డ నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందడంతో కత్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నాగేశ్వరరావు సతీమణి ఈశ్వరమ్మ, కుమారుడు రంగారావును కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. నాగేశ్వరరావు మరణం గ్రామానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.





అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్లో యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. యోగా గురువుల ఆధ్వర్యంలో ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు ప్రజలు, యోగాసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగి రెడ్డి, మనిషా అనంతరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎం యాదగిరి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, బీజెపి జిల్లా నాయకులు కుంచం శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ వైభవ్ రెడ్డి, స్థానిక నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు..

(చేవెళ్ళ నినాదం ప్రతినిధి )

-ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు

### కొనసాగించడమే అసలైన నివాళి.

-శాసనసభ్యులు కాలె యాదయ్య..



**చేవెళ్ళ (సింగిడి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను చేవెళ్ల మండల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు పార్టీల నేతలు చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జయశంకర్ తన జీవితాన్ని రాష్ట్ర సాధ న కోసం పూర్తిగా అంకితం చేశారన్నారు. ఆయన జీవితమంతా తెలంగాణ కోసం కలలు కంటూ, ఉద్యమానికి మార్గదర్శనం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను, స్ఫూర్తిని కొనసాగిస్తామని, అందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, బక్కారెడ్డి మాధవి యాదిరెడ్డి, కె. మంగమ్మ మల్లేష్, మద్దెల శ్రీనివాస్, డి. గోపాల్ రెడ్డి, కృష్ణా నాయక్, తాళ్లపల్లి నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, పిఎసిఎస్ చైర్మన్లు, దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ లొశిక శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి, ఎర్రోనిగూడ మల్లేష్, రామన్నగూడ, ప్రభాకర్, ఖదీర్, సీనియర్ జర్నలిస్ట్ వి, శ్రీనివాసచారి,విశ్వకర్మ సంఘం నాయకులు శ్రీనివాస చారి,ఆనంద్ చారి, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు..

## -పేదలకు సొంతింటిని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం.
## -శాసనసభ్యులు కాలే యాదయ్య.



**చేవెళ్ల (సింగిడి)** పేద ప్రజలను గుర్తించి సొంతింటిని కల సహకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు.. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దండు ఇందిరమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిస ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలనే చిరకాల కోరికను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.
ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రతి పేద కుటుంబం సురక్షితమైన, శాశ్వతమైన గృహంలో నివసించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది. గ్రామీన పట్టణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. "పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రతి అర్హకుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇల్లు లేని ప్రతి పేదవారికి సొంత గూడు కల్పించేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ, వారి ఆర్థిక మరియు సామాజిక స్థితిగతులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజల మన్ననలు పొందుతోంది. ప్రతి కుటుంబం సొంత ఇంటితో సంతోషంగా జీవించే రోజులు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ..





**పాలేరు (సింగిడి):** నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం హై స్కూల్ గ్రౌండ్లో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు శ్రీ సత్య సాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శ్రీ భద్రయ్య గురూజీ, శ్రీ మధు గురూజీలు పాల్గొని యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో దాని పాత్ర గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాజేశ్వరపురంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై యోగా సాధనలో పాల్గొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని గురూజీలు సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన రాజ్యేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండ రంగయ్య ముతాపురం గ్రామ సర్పంచ్ ఏలూరు రామారావు భారతీయ జనతా పార్టీ నాయకులు నున్నా రవికుమార్ ఇంటూరి అశోక్, దండా నరసింహారావు, బెల్లం లక్ష్మి బాగా మురళి, గరిణ వెంకటేశ్వర్లు, భువనగిరి యుగంధర్ నిర్వాహకులను పాల్గొన్న వారు అభినందించారు.

## అర్హులైన కూలీలందరికీ కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలి..
### మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి.
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ డిమాండ్




**పాలేరు (సింగిడి)** గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం కింద వెంటనే కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ సమావేశం చుట్టూ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిద్ధినేని కర్ణకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ పేదల జీవనోపాధికి భద్రత కల్పించాల్సిన ఉపాధి హామీ పథకాన్ని అధికారులు, ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త జాబ్ కార్డుల కోసం పేదలు నాలుగేళ్లుగా దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. ఒకవైపు అర్హులకు కొత్త కార్డులు ఇవ్వడం లేదు సరే, మరోవైపు ఇప్పటికే పాత కార్డులు ఉన్నవారికి కూడా నాలుగేళ్లుగా సరిగ్గా పనులు చూపించకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 14 వారాలుగా కూలీలు చేసిన పనికి రావాల్సిన ఉపాధి బకాయి డబ్బులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తీవ్రమైన ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీసం ఓఆర్ఎస్ ( ఓ ఆర్ ఎస్ ) ప్యాకెట్లు, తాగునీరు, నీడ సదుపాయం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. అలాగే, ఏళ్లుగా ఆశగా ఎదురుచూస్తున్న అర్హులైన వితంతు మహిళలకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాటి వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేదల సమయాన్ని వృథా చేస్తూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల మొండి వైఖరి నశించాలన్నా, మన హక్కులు సాధించుకోవాలన్నా పోరాటమే శరణ్యమని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే మహా ముట్టడి కార్యక్రమానికి భైరవునిపల్లి గ్రామం నుండే కాకుండా మండలంలోని ప్రతి గ్రామం నుండి ఉపాధి కూలీలు, వితంతువులు, వ్యవసాయ కార్మికులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, గ్రామ సహాయ కార్యదర్శి బాలెబోయిన వేంకటేశ్వర్లు, శాఖ సభ్యులు కుంచం బిక్షం, ముత్యాల వేంకటేశ్వరరావు, బాలిన పెద్ద నారాయణ, బాలిన చిన్న నారాయణ మరియు ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ప్రొఫెసర్ జయశంకర్
### నల్లబెల్లి మండలంలో ఘన నివాళులు.



**నల్లబెల్లి, (సింగిడి):** వతెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి మండలంలో ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు మామిండ్ల చిన్న ఐలయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం, ఉద్యమానికి కల్పించిన మేధోబలంచిరస్మరణీయమని పేర్కొన్నారు.
తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఆయన జీవితాంతం అంకితభావంతో పనిచేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమం విజయవంతం కావడంలో ఆయన ఆలోచనలు, రచనలు, ప్రసంగాలు కీలకంగా నిలిచాయని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన దీర్ఘకాల పోరాటంలో జయశంకర్ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రాంతీయ స్వాభిమానం కోసం ఆయన కలలు కన్న సమాజ నిర్మాణమే ఆయనకు నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ఉద్యమకారులు వేముల రాజు, ఎన్నమల్ల నరసయ్య, బత్తిని మల్లయ్య, పులి రమేష్ గౌడ్, కొత్తగట్టు ప్రభాకర్, సామల రాజు, జన్ను రాజయ్య, మహేష్‌తో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల మనసుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని, ఆయన ఆశయ సాధనే ఆయనకు అర్పించే గొప్ప నివాళి అని పేర్కొన్నారు.

## రుద్రగూడెం ఎస్సీ కాలనీకి సీసీ రోడ్డు వరం రూ.6 లక్షలతో నిర్మాణం..
### ఎన్నికల హామీల అమలులో మరో ముందడుగు గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే మాధవ రెడ్డి కృషి ఫలితం
### -- కాంగ్రెస్ నాయకుల వెల్లడి.



**నల్లబెల్లి, (సింగిడి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం ఎస్సీ కాలనీ ప్రజల ఎన్నో ఏళ్ల రహదారి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సుమారు రూ. 6 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలు, ఆశీస్సులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎస్సీ కాలనీలో వర్షాకాలంలోబురదమయంగా మారే రహదారుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటుండగా, సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ లక్ష్యమని అన్నారు. పదవి చేపట్టిన తక్కువ సమయంలోనే గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. గ్రామంలో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ రుద్రగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, రైతులు రాకపోకల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులుతొలగిపోతాయని గ్రామస్థులుఅభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్మీర తిరుపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతి రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నూరి కట్టయ్య, యూత్ అధ్యక్షుడు అయ్యప్ప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కరుణాకర్, శివాజీ, చింటు, రాజు, 4వ వార్డు సభ్యురాలు అజ్మీర శ్రీలత రాజు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గంధం కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జి గద్దల సురేష్, పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ సింగ్, లింగారెడ్డి, అమరేందర్, రమేష్, బాలరాజు, కుమార్, రాజయ్య, సుభాష్, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చేవెళ్ల మున్సిపాలిటీ దేవుని ఎర్రవల్లి మూడో వార్డులో అర్జున్



స్వప్న నరసింహులు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాన్ని కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం చేశారు. అనంతరం దంపతులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చీర శ్రీనివాస్ సామ విట్టల్ రెడ్డి బెస్ట్ పురం శ్రీశైలం సామ మాణిక్య రెడ్డి కంకంటి శ్యామలయ్య మంగలి నరసింహులు ఎదురే రాములు చాకలి పాండు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

(చేవెళ్ల నినాదం ప్రతినిధ్ )



### చిన్నారులను ఆశీర్వదించిన భాగం హేమంత రావు, వెన్నుపూసల సీతారాములు

**పాలేరు సింగిడి):** మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన నూతన పట్టువస్త్రాల వేడుక నయనానందకరంగా సాగింది. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు – నందిని దంపతుల కుమారుడు, కుమార్తెల నూతన పట్టువస్త్రాల వేడుకలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, కాంగ్రెస్ మండల నాయకులు నల్లని మల్లికార్జున్ రావు, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్ ప్రజాప్రతినిధులు మరియు బంధుమిత్రులు పాల్గొని చిన్నారులకు దీవెనలు అందించారు.



### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
### బిజెపి నాయకులు పిట్టల సూరిబాబు

పాలేరు సింగిడి)
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని సమరీక్షించాలని బిజెపి ఓబీసీ మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు అన్నారు. నరేంద్రమోదీ గారి 12 సంవత్సరాల పాలన సందర్భంగా రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పిట్టల సూరిబాబు ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా స్థానిక సెంటర్లో ఓబీసీ మోర్చా నాయకులతో మొక్కను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి 12 ఏళ్ల పాటు ప్రధానిగా అనేక సేవలు అందించారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వంతో సంక్షేమ ఫలాలు పొందారని అన్నారు. మోడీ పాలనలో దేశం మరింత ముందుకు పోతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు షేక్ షర్ఫుద్దీన్ పురాణం దివాకర్, సయ్యద్ మోహినుద్దీన్,కొండా హర్షవర్ధన్, ఓబీసీ నాయకులు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, పుట్టా సత్యనారాయణ, ఎలిగేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా యోగా వేడుకలు.



పాలేరు సింగిడి) పపంచ యోగ దినోత్సవం సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ డే లో పలువురు పాల్గొన్నారు. యోగా విన్యాసాలను ప్రదర్శించారు. యోగా వలన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులతో పాటు బీజేపీ పార్టీ నాయకులు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, కొండా హర్ష వర్ధన్, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు, రామకృష్ణ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పలు ప్రవేట్ సంస్థలలో యోగా డే ను నిర్వహించారు. మండలం లోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో పలు చోట్ల యోగా దినోత్సవం ను నిర్వహించారు.

### రాజ నర్సింలు కు దళిత రత్న అవార్డు.




కామారెడ్డి సింగిడి) : కామారెడ్డి జిల్లా అడ్లూరు గ్రామానికి చెందిన పెరుమాండ్ల రాజ నర్సింలు దళిత హక్కులు,ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా దళిత రత్న అవార్డు అందుకున్నారు పెరుమాండ్ల రాజ నర్సింలు గత కొన్ని సంవత్సరాలుగా దళిత,బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ హక్కుల కోసం,అలాగే పేదల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేస్తున్నారు. ఆయన సేవలను,కృషిని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుతో సత్కరించింది. అవార్డును డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ నగరం లోని బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోని తెలంగాణ ప్రభుత్వ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా పెరుమాండ్ల రాజ నరసింహ కు అందించారు. దళిత రత్న అవార్డు పెరుమాండ్ల రాజ నరసింహ పోరాటానికి ఒక గుర్తింపు అని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డా పసుల రాంమూర్తి కొనియాడారు ఇట్టి కార్యక్రమంను సుతారి సుధాకర్, కంకణాలు రమేష్,కంకణాల జగన్,రవి,శ్యామ్, గణేష్,మరియు పలువురు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించాలి

## తులం బంగారం హామీ అమలు చేయలేకే కుట్రలు: మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్‌రావు

**కరీంనగర్, (సింగిడి):** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీని అమలు చేయలేక పథకాలపై న్యాయ పరమైన సమస్యలు సృష్టిస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాలతో నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నరదాసు లక్ష్మణ్‌రావు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత లేదంటూ హైకోర్టులో కేసు వేయడం, అనంతరం ప్రభుత్వం సకాలంలో స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కోర్టు ఇచ్చిన గడువులో ప్రభుత్వం సమర్థవంతంగా స్పందించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే న్యాయ నిపుణులతో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న శాసన సభ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి పథకాలకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్, కార్పొరేటర్లు నలువాల రవీందర్, యూసుఫ్, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల సరిత, అశోక్, గందె మాధవి, మహేష్, మైఖేల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా శ్రేణులు హాజరయ్యారు.

# 30 రోజులు దాటిన అర్జీలను పెండింగ్‌లో ఉంచొద్దు

## కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, (సింగిడి):** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నిరంతరం పర్యవేక్షిస్తున్నందున 30 రోజులు దాటిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పింఛన్ల దరఖాస్తుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారు ఎవరూ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని తెలిపారు. పాఠశాల విద్యార్థుల ఏకరీతి దుస్తుల పంపిణీలోనూ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.




**పింఛన్ల దరఖాస్తులకు ఆహార భద్రత కార్డు ప్రామాణికం...**

చేయూత పింఛన్లకు సంబంధించి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి గీత, మెప్మా ప్రాజెక్టు అధికారి స్వరూప రాణి మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్ మినహా ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు, దివ్యాంగులు తదితర పింఛన్లకు ప్రస్తుతం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలకు గ్రామీణ ప్రాంతాల్లో 35 ఏళ్లు, పట్టణ ప్రాంతాల్లో 40 ఏళ్లు నిండి ఉండాలని పేర్కొన్నారు. కొత్త పింఛన్ల దరఖాస్తులకు ఆహార భద్రత కార్డునే ప్రామాణికంగా తీసుకుంటున్నామని, గత నిబంధనలే కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రతి గ్రామపంచాయతీ, మండల కేంద్రం, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థలో పింఛన్లకు సంబంధించిన సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో గ్రామసభలు, వార్డు సభలు, ప్రజాపాలన వారోత్సవాల్లో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. గతంలో పత్రాలు సమర్పించని వారు, దరఖాస్తు చేయని అర్హులు మాత్రం అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తిస్తారని తెలిపారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించాలి

## తులం బంగారం హామీ అమలు చేయలేకే పథకాలపై కుట్రలు, ఎన్నికల 420 హామీలు ఆరుగ్యారంటీలు అమలు చేయాలి

### మాజీ ఏంఎల్ఏ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివిరామకృష్ణ రావు




**కరీంనగర్, (సింగిడి):** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిలిపివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణరావు ఆదేశాలతో మానకొండూర్ మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రసమయి బాలకిషన్ రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణరావు, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని అమలు చేయలేక పథకాలపై న్యాయపరమైన సమస్యలు సృష్టిస్తోందని విమర్శించారు. ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జివి. రామకృష్ణ రావు మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న శాసనసభ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి పథకాలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ సామాజిక మాధ్యమాల కన్వీనర్ పావని గౌడ్, అధికార ప్రతినిధి శతరాజ్ యాదగిరి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఉద్యోగులకు సన్మానం

## రాజిరెడ్డి భాస్కర్ లను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, (సింగిడి):** విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న జమ్మికుంట మున్సిపాలిటీ లో మేనేజర్ గా పని చేస్తున్న గుర్రాల రాజిరెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పనిచేస్తున్న భాస్కర్ ను మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ సోమవారం తమ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నుండి వెలువడిన ఉత్తమ సేవా పురస్కారాల అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. వారు నిస్వార్థంగా



నిస్పక్షపాతంగా సేవలు అందించడం అభినందనీయమని భవిష్యత్తులో ఇదే విధంగా పనిచేస్తూ మున్సిపల్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్ కౌన్సిలర్లు చందా రాజు దిడ్డి రాము వేణుగోపాలరావు అజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులపై మేయర్ ఆకస్మిక తనిఖీ

## నాణ్యతలో ఎలాంటి రాజీ వద్దు: మేయర్ కోలగాని శ్రీనివాస్



**కరీంనగర్, (సింగిడి):** నగరంలోని 60వ డివిజన్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ కోలగాని శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పనుల ప్రదేశానికి చేరుకున్న ఆయన రోడ్డు నిర్మాణ పురోగతితో పాటు పనుల నాణ్యతను పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి వినియోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత, కాంక్రీట్ మిశ్రమం, రోడ్డు మందం, నిర్మాణ పద్ధతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా పనులను పూర్తి చేయాలని మేయర్ స్పష్టం చేశారు. అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# పీయంజే. జ్యువెలర్స్ దోపిడీ ముఠాపై పీడీ యాక్ట్

## ఐదుగురు ప్రధాన నిందితులపై నిర్బంధ ఉత్తర్వులు జారీ

**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ పట్టణంలోని పీ.యం.జే. జ్యువెలర్స్‌లో జరిగిన బందిపోటు దోపిడీ కేసులో ప్రధాన నిందితులైన ఐదుగురు ముఠా సభ్యులపై కరీంనగర్ పోలీసులు పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. 2026 మే 3న జ్యువెలర్స్‌లోకి చొరబడిన దుండగులు సిబ్బందిపై



తుపాకులతో కాల్పులు జరిపి, సుమారు రూ. 82 లక్షల విలువైన బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఈ కేసులో ఇప్పటివరకు ఏడుమంది నిందితులను అరెస్టు చేయగా, ప్రధాన నిందితులైన రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జాగీరా సింగ్, రాహుల్ కుమార్ అలియాస్ ప్రద్యుమాన్, సూర్యమణి కుమార్ అలియాస్ సనోజ్, యాదవ్ అలియాస్ జైసల్ అర్జిన్, మొహమ్మద్ అదిల్ ఖాన్‌లపై ఆగస్టు 17న పీడీ యాక్ట్ అమలు చేశారు. నేర కార్యకలాపాలను అరికట్టడం, ప్రజల భద్రతకు భరోసా కల్పించడం, భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడకుండా నిరోధించడంకోసం ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఆయన జారీ చేసిన నిర్బంధ ఉత్తర్వులను కరీంనగర్ జిల్లా జైలులో నిందితులకు అందజేసి, అనంతరం వరంగల్ కేంద్ర కారాగారానికి తరలించారు. పీడీ యాక్ట్ అమలులో కీలకంగా వ్యవహరించిన కరీంనగర్ పట్టణ ఏసీపీ ఎన్. వెంకటస్వామి, రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ కె. సృజన్ రెడ్డిని కమిషనర్ అభినందించారు. నేరస్థులపై కరీంనగర్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని గౌష్ ఆలం స్పష్టం చేశారు.

# రైతులకు సొసైటీ అందిస్తున్న పథకాలపై విద్యార్థుల క్షేత్ర పరిశీలన

## సహకార సొసైటీని సందర్శించిన అగ్రికల్చర్ విద్యార్థులు .. రైతులకు అందిస్తున్న సేవలను వివరించిన పిఏసిఎస్ చైర్మన్

**జమ్మికుంట, (సింగిడి):** చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీ హైదరాబాద్ అగ్రికల్చర్ విద్యార్థులు సురేష్ జ్ఞాన విహార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు సోమవారం జమ్మికుంట పట్టణంలోని రైతు సహకార సంఘాన్ని సందర్శించారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రాజెక్టు వర్క్ నిర్వహిస్తున్న ఈ యూనివర్సిటీల అగ్రికల్చర్ విద్యార్థులు రైతులకు సహకార సంఘం అందిస్తున్న సేవలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులకు పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థులకు సొసైటీ అందిస్తున్న సేవల గురించి పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతులకు సొసైటీ ద్వారా పరకమైన సంక్షేమ పథకాలు అందిస్తారని వారికి సహకార సంఘం ద్వారా రుణాలు ఎలా ఇస్తారని పలు ప్రశ్నలు అడిగారు. దానికి స్పందించిన సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ, సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి రైతుకు ఒక ఎకరానికి 40 వేల రూపాయలు అప్పుగా ఇస్తామని అది కూడా 3లక్షల వరకు మాత్రమే ఇస్తామని తెలిపారు. ఇచ్చిన అప్పు 6 నెలలకు చెల్లించాలని దానికి తక్కువ వడ్డీ ఉంటుందని ఒకవేళ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే రుణ మాఫీ అవుతుందని లేకపోతే తిరిగి చెల్లించాల్సి ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. అంతేకాకుండా బంగారం తాకట్టు పెట్టుకొని కూడా రైతులకు అతితక్కువవడ్డీకి రుణాలు అందిస్తామని ఇది కేవలం రైతు సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సహకార సంఘం అని తెలిపారు. ఇవే కాకుండా రైతులకు సబ్సిడీ రేట్లపై ఎరువులు అందిస్తామని వాటితోపాటు ఐకేపీ కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని సొసైటీ ఉంటుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యా





ర్థులు వారికి కృతజ్ఞతలు తెలిపి ఇలాంటి సహకార సంఘాల సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం వల్ల మాకు కొన్ని విషయాలు సులభంగా తెలుసుకోవడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ పొన్నగంటి సంపత్ అందించిన సహకారం మరువలేనిది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు డి.నవ్య బి.జోష్నా ఎస్ మమత రెడ్డి మనీషా హాజీరా మనిషి గంగా రేణుక ప్రవళిక సంధ్యారెడ్డి తోపాటు సురేష్ విజ్ఞాన విహార్ యూనివర్సిటీ విద్యార్థులు కే.స్నిగ్ధ కే మోహన ప్రియదర్శిని బీ యేసు రాజ్యం బీ లహరి ఎన్ లిఖిత ఎం నాగ పూజిత కల్పన పి నవ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, (సింగిడి):** గూడు లేని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం ఇల్లు లేకుండా ఉండకూడదని సొంత ఇల్లు లేని అర్హులైన వారందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలో ఎంబెరి మమత రవికుమార్ దంపతులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లును నిర్మించుకొని సోమవారం గృహప్రవేశం చేసిన కుటుంబాన్ని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అభినందించి వారికి నూతన వస్త్రాలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని అర్హులకు తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్




కౌన్సిలర్ వైస్ చైర్మన్ షాహిద్ కోరుట్ల వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్తల మండల అధ్యక్షుడు ఎల్లిగాల నరసయ్య, కోరుట్ల నియోజక వర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఇంద్రవెల్లి మహిపాల్ రెడ్డి, ఎంబెరి సత్యనారాయణ, మార్తం ప్రతాప్, ఆకాష్, మామిడాల మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసంగికి అవార్డుల వర్షం

## రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో.. డాన్స్ స్టూడియో విద్యార్థుల విజయకేతనం

**జమ్మికుంట, (సింగిడి):** కరీంనగర్‌లోని కళాభారతి కరీంనగర్ ఇన్‌స్టాండ్ ఎదురుగా స్టార్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 16, 2026న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ చేపట్టారు ఈ సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో ప్రసంగి డాన్స్ స్టూడియో ఓ ఫిట్‌నెస్ సెంటర్, జమ్మికుంట విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్, ఆల్ స్టైల్స్ తదితర విభాగాల్లో సోలో, డ్యూయెట్, గ్రూప్ కేటగిరీల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో ఆద్య అశ్విత ప్రథమ బహుమతి సాధించగా, సీనియర్ ఫోక్ సోలో విభాగంలో వి. భవన ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. అలాగే జూనియర్ వెస్ట్రన్ సోలో విభాగంలో పి. ప్రకృతి ద్వితీయ బహుమతి, జూనియర్ ఫోక్ సోలో విభాగంలో కె. రసజ్ఞ ద్వితీయ బహుమతి సాధించారు. జూనియర్ ఫోక్ డ్యూయెట్ విభాగంలో కె. రసజ్ఞ, పి. ప్రకృతి జంట ద్వితీయ బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా ప్రసంగి డాన్స్ స్టూడియో డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. "ఇప్పటివరకు మా ప్రసంగి డాన్స్ స్టూడియో విద్యార్థులు 15 రాష్ట్ర స్థాయి నృత్య పోటీల్లో, అలాగే 2 జాతీయ స్థాయి నృత్య పోటీల్లో విజయాలను సొంతం చేసుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని, గర్వంగా ఉంది. విద్యార్థుల ప్రతి పోటీలో తమ ప్రతిభను నిరూపించుకుంటూ వరుస విజయాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు. "ఈ




విజయాల వెనుక విద్యార్థులకు నిరంతరం శిక్షణ అందిస్తూ కృషి చేస్తున్న ప్రసంగి డాన్స్ మాస్టర్స్, ప్రసంగి, కె. రాజేష్ లకి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ పిల్లలను నిరంతరం ప్రోత్సహిస్తూ, పోటీలకు పంపిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఇదే స్ఫూర్తితో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రసంగి డాన్స్ స్టూడియోతో పాటు జమ్మికుంటకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాల పట్ల స్టూడియో మాస్టర్లు, తల్లిదండ్రులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.

### మాజీ విద్యాధికారి భావన ఋషి గుండెపోటుతో మృతి

**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట పట్టణంలోని కృష్ణకాలనీకి చెందిన మాజీ విద్యాధికారి భావన ఋషి సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించారు. అనంతరం ఇన్చార్జి విద్యాధికారిగా తన సేవలను అందించారు. సోమవారం ఉదయం తన పనులు తాను చేసుకుంటూ అటు ఇటు తిరిగిన భావన ఋషి ఒకసారిగా కుప్పకూలి పడిపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు హుటాహుటిన పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారని కుటుంబ సభ్యులు



పేర్కొన్నారు. భావన ఋషి మృతి పట్ల పలువురు పూర్వ విద్యార్థులు, సహచర సిబ్బంది కాలనీవాసులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భావన ఋషి విద్యారంగంలో అందించిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఆయన ఆకస్మిక మృతి బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. సాయంత్రం జమ్మికుంటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వంపై భగ్గుమన్న బిఆర్ఎస్ నాయకులు

**జమ్మికుంట, (సింగిడి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అలాంటి ప్రయత్నాలు ఉపసంహరించుకొని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం మండిపడుతూ జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కు వినతిపత్రం అందించిన బీఆర్ఎస్ శ్రేణులు. సోమవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏ డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయాలని నిరసిస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ లు మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని



గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెలుగింటి ఆడబిడ్డల పెళ్లికి మేనమామ కట్నం కింద లక్ష రూపాయలను కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేరుతో అందించి ఎంతో మంది కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ఆ పథకాలు తీసివేయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇది దిక్కుమాలిన చర్యని వారు ఆరోపించారు. గత ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి పథకం తో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 420 హామీలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ

### సంక్షేమ పథకాలు కొనసాగించాలని నిరసన కళ్యాణ లక్ష్మితోపాటు తులం బంగారం అందించాలి

#### తహసిల్దార్‌కు వినతి పత్రం అందించిన గులాబి నేతలు



నినాదాలు చేశారు. అనంతరం ఆయన వినతిపత్రాన్ని కల్పించేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సురేందర్రావు మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డి మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ కౌన్సిలర్లు పొన్నగంటి రాము డాక్టర్ కేసరి సంజీవ్ వేణుగోపాలరావు తో పాటు నాయకులు మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ మనోహర్ రావు పర్లపల్లి రమేష్ పాతకాల రమేష్ గాజుల భాస్కర్ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు వెల్లుపల్లి శ్రీనివాస్ బిట్ల రాజేందర్ రావులపల్లి ఉదయ్ తోపాటు మాజీ గంగారెడ్డి శ్రీనివాస్ తో పాటు పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాగుల పంచమి సందర్భంగా

# ఆలయాల్లో భక్తుల సందడి



**జమ్మికుంట, (సింగిడి):** శ్రావణమాసం సోమ వారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. పట్టణంలోని అతి పురాతనమైన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాస సందర్భంగా సోమవారం శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కావడంతో పాటు నాగుల పంచమి సందర్భంగా వందలాది మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నాగేంద్రుడికి పాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ విధంగా శ్రావణమాసంలో సోమవారం రోజున శివునికి అర్చనలు అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ శ్రావణమాసంలో సోమవారం రోజున నాగుల పంచమి రావడం అత్యంత విశేషమైన రోజు అని ఈ రోజున పూజలు నిర్వహించడం వల్ల భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని జమ్మికుంట పట్టణ ప్రజలపై ఆ విశ్వేశ్వరుని దీవెనలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి



**వెల్గటూర్, (సింగిడి):** మండలంలో సోమవారం నాగుల పంచమి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో మహిళలు వేకువజామునే స్నానమాచరించి, తమకు సమీపంలోని పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీర్చే నాగమ్మ తమ కుటుంబాలను చల్లగా చూడాలని భక్తులు ప్రార్థించారు. తరతరాలుగా సాంప్రదాయంగా వస్తున్న నాగుల పంచమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో శివాలయాలన్నీ కిటకిటలాడాయి.

జమ్మికుంటలో నియోజకవర్గం స్థాయి

# బిఎల్ఏ2ల సమావేశం..

## సర్ ఫేజ్-2పై దిశా నిర్దేశం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు




**జమ్మికుంట, (సింగిడి):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్ ఫేజ్-2కి సంబంధించి బీఎల్ఏ-2ల తో సోమవారం రోజున బిజెపి ముఖ్య సమావేశం నిర్వహించింది.. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ముఖ్య అతిథిగా విచ్చేసి ఓటర్ల జాబితా పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై, ఫేజ్ 2 పై చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు.. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో చేర్చడం ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయడంపై రాష్ట్ర నాయకులు ఆంటోని రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ రావి బాబు ఎస్ఐఆర్ నియోజకవర్గ బీఎల్ఏ-1 ప్యానెల్ రఘునాథ్ ఐఆర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సిరిసేపాక్ నరసింహారావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నిర్మల దేవి, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరబోయిన రాజేష్, తుర్పటి రాజు, పారుపల్లి కొండల్ రెడ్డి, ర్యాకం శ్రీనివాస్, బత్తిని నరేష్, బైరెడ్డి వెంకటరమణారెడ్డి వీరితో పాటు పలువురు మండల పదాధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సినిమా సింగిడి
Cinma Singidi
గురువారం
20-8-2026



# రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్

అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.



## అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల
## వాయిదా వార్తలను ఖండించిన టీమ్

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ – వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పు లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది.

## వియత్నాం టూర్‌లో సమంత, రాజ్ నిడుమోరు

టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం వియత్నాంలో తన భర్త, ప్రముఖ దర్శక–నిర్మాత రాజ్ నిడిమోరు తో కలిసి బేబీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే తాము మొదటి బిడ్డకు స్వాగతం పలకబోతున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేకమైన క్షణాలను ఆస్వాదించేందుకు ఈ క్యూట్ కపుల్ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు. అక్కడి సుందరమైన ప్రదేశాలను చుట్టేయడంతో పాటు, పలు రకాల ఫన్ యాక్టివిటీస్‌లో సమంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అక్కడి ప్రత్యేకమైన స్థానిక ఫుడ్‌ను టేస్ట్ చేస్తూ ఎంజాయ్ చేసిన వీడియోలు, ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ బేబీమూన్ పిక్స్ మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా, టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.


## టాక్సిక్ ..
## పెద్దల సినిమా మాత్రమే

### పిల్లలు చూడొద్దన్న నటుడు యశ్

సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్ యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకోవాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం' అని చెప్పారు. ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్ మాట్లాడారు. విమర్శలను తోసిపుచ్చారు. 'ఈ చిత్రం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. కథ నిర్దిష్టమైన దిశకు చేరుకోవాలంటే ప్రతి పాత్రలోని వేర్వేరు పొరలను ఆవిష్కరించడం చాలా ముఖ్యం. ట్రైలర్, పాటలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవి కేవలం రెండు పాత్రల మధ్య ప్రేమను ఆవిష్కరించే సన్నివేశాలు మాత్రమే. వాటిని అలా మాత్రమే చూడండి. గీతూ మోహన్‌దాస్ ఒక దర్శకురాలు.. మహిళలకు కూడా భావోద్వేగాలు పంచుకునే హక్కు ఉంటుంది. కేవలం పబ్లిసిటీ కోసం కాకుండా, కథలోని ప్రాధాన్యతను బట్టే ఆయా సన్నివేశాలు చిత్రీకరించాం' అని యశ్ అన్నారు.




## 24న మహాకాళి
## ఫస్ట్ గ్లింప్స్




పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుం డగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


## యువతితో దొరికిన
## ఈశ్వర్ సాయి



జానపద గేయాల్లో నటించే కళాకారుడు ఈశ్వర్ సాయి ఓ యువతితో ఏకాంతంగా గడుపుతూ భార్యకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అతడి భార్య మంగళవారం అర్ధరాత్రి తన బంధువులతో వచ్చి వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. తనను వదిలేసి పరాయి యువతితో ఎందుకు తిరుగుతున్నావని, నా బతుకు ఏంచేద్దాం అనుకుంటున్నావని ఈశ్వర్ సాయిని అతడి భార్య నిలదీసింది. కాగా ఈశ్వర్ సాయి, అతడితో పట్టుబడిన యువతి ఇటీవల జానపద పాటలో ముఖ్య పాత్రలు పోషించారు. ఆ పరిచయమే వాళ్లను దగ్గర చేసింది. ఇక 'బాసింగ బాసింగా బలాలే' పాట ఈశ్వర్ సాయికి మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈశ్వర్ సాయి యువతితో పట్టుబడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్‌ల నుంచి రకరకాల కామెంట్లు వస్తున్నాయి.

## ఓటిటిలోకి శ్రీనివాస
## మంగాపురం

తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగు పెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి. వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ).. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.




Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090